ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ రూరల్
20
శుక్రవారం 5, జనవరి 2018

మెగా టెక్స్‌టైల్‌పార్కు స్థలాన్ని పరిశీలించిన కొరియా బృందం



మార్గాలు, భూమిస్థితి నీటి సౌకర్యం పరిశీలన

20లో

'కల్యాణలక్ష్మి, షాదీముబారక్' పేదల కన్నీళ్లు తుడవడం లేదు.. ఆడపిల్ల పెళ్లి అవసరాలకు సకాలంలో డబ్బులు అందడం లేదు. సర్కారు సదుద్దేశంతో పథకాన్ని ప్రవేశపెడితే అధికారుల తీరుతో అందని ద్రాక్షగా మారుతోంది. జిల్లాకు సంబంధించి 3,868 దరఖాస్తులు రాగా 1,764 మందికి నేటికీ చెక్కులు పంపిణీ చేయలేదు. ఇందులో జనవరి 2017లో పెళ్లిల్లు జరిగినవారు కూడా ఉన్నారు. వెయ్యికి పైగా దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఉండడం గమనార్హం. సెప్టెంబరు నుంచి గ్రామాల్లో భూ సర్వే జరుగుతుండడంతో సిబ్బంది బిజీబిజీగా మారారు. దీంతో దరఖాస్తులన్నీ పేరుకు పోయాయి. ఎమ్మెల్యేల ఆమోదముద్ర వేసినా మరికొన్ని దరఖాస్తులు ఆర్డీవో కార్యాలయాల్లో మగ్గుతున్నాయి.

-పరకాల

పెళ్లికి అందని పైసల్







9లో

Kalyana Lakshmi

- సకాలంలో అందని 'కల్యాణలక్ష్మి' డబ్బులు
- జిల్లాలో 3,868 దరఖాస్తులు
- 1,764 లబ్ధిదారుల ఎదురుచూపులు
- దరఖాస్తుల పరిశీలనలో అధికారుల నిర్లక్ష్యం
- తహసిల్దార్ కార్యాలయాల్లో వెయ్యికిపైగా పెండింగ్
- భూ సర్వేలతో పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది

పల్లెల అభివృద్ధి కోసమే..

పల్లె ప్రగతి

రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి నెక్కొండ మండలంలో యాత్ర

15

మహాజాతరకు 'దిశానిర్దేశం'



- భక్తుల సౌకర్యార్థం మేడారానికి రూట్‌మ్యాప్
- జాతరలో రెండోసారీ వన్‌వే పద్ధతే
- కొత్తగా కాటారం - కాల్వపల్లి వన్‌వే ఏర్పాటు
- సిరోంచ నుంచి కాళేశ్వరం, కాటారం మీదుగా కొత్తరూట్
- 33 పార్కింగ్ స్థలాల ఏర్పాటు

11లో

నిరసన



సెల్ టవర్ ఎక్కిన టీఆర్‌ఎస్వీ నాయకుడు పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో మనస్తాపం నెక్కొండలో సోమయ్య హల్‌చల్

7



- ప్రజలు, ప్రభుత్వశాఖల భాగస్వామ్యంతో అభివృద్ధి
- లక్ష్యసాధనలో కమిషనరేట్ పోలీసుల ముందంజ
- డీజీపీ ముదిరెడ్డి మహేందర్‌రెడ్డి
- మానుకోట సందర్శన

12

శాంతిభద్రతలకు నిలయంగా రాష్ట్రం

ప్రజామిత్రృత్వ పోలీసు వ్యవస్థ రావాలి

స్వాధీనం



- అక్రమంగా ఇసుక రవాణా
- 12 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత
- వర్ధన్నపేటలో అధికారుల దాడులు

3

ఇద్దరు కరుడుగట్టిన ఖైదీలు వరంగల్ సెంట్రల్ జైలు నుంచి అత్యంత చాకచక్యంగా తప్పించుకున్న సంఘటన జిల్లా ప్రజలకు గుర్తుండే ఉంటుంది. వీరిలో ఒకరిని మర్నాడే పోలీసులు అరెస్టు చేసినా.. ఇంకో ఖైదీని పట్టుకునేందుకు నెల పాటు సాగిన గాలింపు సస్పెన్స్ థ్రిల్లర్ స్టోరీని తలపిస్తుంది. పూర్తి వివరాలివీ..



రాజేష్‌యాదవ్‌ను అరెస్టు చేసిన సీసీఎస్ సిబ్బంది అభినందిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఛేజింగ్..
హైడ్రామా

- వరంగల్ సెంట్రల్ జైలు నుంచి పరారైన ఖైదీల పట్టివేతలో పోలీసుల సాఫల్యం
- బీహార్‌కు వెళ్లి.. మారువేషాల్లో గాలించి రాజేష్‌యాదవ్ పట్టివేత
- పట్టుకోబోతే ఎదురుదాడి
- ప్రాణాలకు తెగించి అరెస్టు
- సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించే ట్విస్టులు
- గాలింపు బృందానికి అప్పటి వరంగల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ నేతృత్వం

అది వరంగల్ సెంట్రల్ జైలు. 2016 సంవత్సరం నవంబర్ 11వ తేదీ.. సమయం అర్ధరాత్రి.. చుట్టూ ఫ్లడ్ లైట్ల వెలుగులో, చీమచిటుక్కుమన్నా పట్టేసేంత పకడ్బందీ పహారా నడుమ కారాగారం నిశ్శబ్దం గుప్పిట్లో ఉంది.. ఖైదీలంతా గాఢ నిద్రలో ఉన్నారు.. యావజ్జీవ కారాగారశిక్ష అనుభవిస్తున్న ఇద్దరు కరుడుగట్టిన ఖైదీలు సైనిక్ సింగ్, రాజేశ్ యాదవ్‌లు మాత్రం తమ దుప్పట్లను తాళ్లుగా పేనే పనిలో పడ్డారు.. దాన్ని వాడుకొని ఎత్తయిన జైలు గోడను, దానికి కంచెగా బిగించి ఉండే హైఓల్టేజీ విద్యుత్ తీగలను దాటేశారు..

దావానలంలా వ్యాపించిన వార్త..

మరునాడు ఈవిషయాన్ని జైలు సిబ్బంది, అధికారులు గుర్తించారు.. ఈ వార్త దావానలంలా వ్యాపించింది. తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ పరిస్థితుల్లో తీవ్ర ఒత్తిళ్ల నడుమ రంగంలోకి దిగిన పోలీసులు పరారైన ఖైదీల ఆచూకీ కోసం వేట మొదలుపెట్టారు. కేవలం 24 గంటల వ్యవధిలో సైనిక్‌సింగ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్నంలో ఉన్న గాజువాకలో పోలీసులు అరెస్టు చేయగలిగారు. ఇక రెండో ఖైదీ రాజేష్ యాదవ్ ఆచూకీ పోలీసులకు అంత ఈజీగా దొరకలేదు.. ఇతన్ని గాలించే బృందానికి ప్రస్తుతం ఘనపూర్ సీఐగా పనిచేస్తున్న నరేందర్(అప్పటి వరంగల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్) నేతృత్వం వహించారు. ఈ టీమ్‌లో ఎస్ఐ సుబ్రహ్మణ్యం, హెడ్‌కానిస్టేబుళ్లు వీరస్వామి, శివకుమార్, కానిస్టేబుళ్లు మహేష్, రాజశేఖర్, రాజు ఉన్నారు.

నెలపాటు నిద్రాహారాలు మాని గాలింపు..

మరోవైపు.. ఆచూకీ దొరకకుండా తప్పించుకు తిరిగిన రాజేశ్ యాదవ్ వరంగల్ నుంచి సికింద్రాబాద్‌కు చేరుకున్నాడు. అక్కడ ఉంటున్న తన మిత్రుడి ఇంట్లో మూడురోజులు తలదాచుకున్నాడు. అక్కడి నుంచి బీహార్ రాష్ట్రం పాట్నా మీదుగా జహానాబాద్ జిల్లాలోని తన స్వగ్రామమైన సాహూబీగుకు చేరుకున్నాడు. బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందాడు. పోలీసుల ప్రత్యేక బృందం దాదాపు నెలపాటు నిద్రాహారాలు మాని అనేక చోట్ల గాలించింది. అనుమానం వచ్చిన ప్రతీచోటికి వెళ్లింది. ప్రతీ ఇంటిని గాలించింది. ఊహూ! అస్సలు ఆచూకీ దొరకలేదు. ఏం చేయాలో పాలుపోని స్థితి! అప్పటికే పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి పెరగసాగింది.. పరారైన ఖైదీ ఆచూకీ గుర్తించలేకపోతున్నారంటూ ప్రసార మాధ్యమాల్లో వార్తలు వస్తూనే ఉన్నాయి.. ఈ క్లిష్ట తరుణంలోనూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాజేష్‌యాదవ్‌ను గాలించసాగింది వరంగల్ పోలీస్ టీమ్.

తీగలాగితే డొంక కదిలింది..

గాలింపు క్రమంలో లభించిన ఒక చిన్న ఆధారం పోలీస్ టీమ్‌కు ఆశాకిరణంగా మారింది. తీగలాగితే డొంక కదిలింది. రాజేశ్ యాదవ్ ఎక్కడున్నాడనే దానిపై కచ్చితమైన సమాచారం లభించింది. దీంతో సీసీఎస్ ప్రత్యేక బృందం నవంబర్ 26న సాహూబీగి గ్రామానికి బయలుదేరింది. రెండు రోజుల ప్రయాణం తర్వాత జహానాబాద్ జిల్లాకు చేరుకొని, అక్కడి ఒక లాడ్జిని అద్దెకు తీసుకున్నారు. అందులో ఉంటూ రాజేశ్‌యాదవ్‌ను పట్టుకునేందుకు పకడ్బందీ వ్యూహాన్ని రచించారు.

వేషం మార్చుకొని.. కూలీల అవతారమెత్తి..

సీసీఎస్ బృందంలోని పోలీసులు కోడ్ భాషను ఎంచుకున్నారు. ఇద్దరిద్దరు ఒక్కో టీమ్‌గా విడిపోయారు. వేషం మార్చుకున్నారు.. రాజేశ్‌కు భార్యాపిల్లలంటే ఇష్టమని, వారిని, సొంతూరు సాహూబిగును విడిచి ఉండలేడని విచారణలో తెలుసుకున్నారు. ఓ ప్రైవేటు వాహనంలో సాహూబీగి గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో 4జీ సెల్‌టవర్ నిర్మాణానికి అనువైన స్థలం కోసం చూస్తున్నామంటూ ఊరంతా తిరిగారు. అలా ఆ గ్రామానికి వరుసగా 10 రోజులపాటు వెళ్లొచ్చారు.. సాహూబీగు గ్రామం ఒకప్పుడు కరుడుగట్టిన నేరస్తులకు నిలయమని తెలుసుకున్నారు. చివరికి రాజేశ్‌యాదవ్ గ్రామంలోని తన అత్తగారింట్లో తలదాచుకున్నట్టు గుర్తించారు. డిసెంబర్ 5న సాయంత్రం సీసీఎస్ పోలీసులు రాజేశ్ యాదవ్ అత్తగారింటి వద్ద మాటువేశారు. పోలీసుల్లో ఒకరు మెల్లిగా ఇంటి వద్దకు వెళ్లి తలుపుతట్టారు. రాజేశ్ యాదవ్ బావమరిది శంకర్ బయటకు వచ్చి హిందీలో 'కౌన్ చాహియే?(ఎవరు కావాలి?)' అని అడిగాడు. ఒక వ్యక్తి గురించి వచ్చామని ఆయన ఇల్లు దొరకడం లేదని మాటల్లో పెట్టి లోపలికి వెళ్లేందుకు పోలీసులు ప్రయత్నించగా శంకర్ అడ్డుకున్నాడు. పోలీసులు తనను పట్టుకునేందుకు వచ్చారని పసిగట్టిన రాజేశ్‌యాదవ్ ముఖానికి తలపాగా చుట్టుకొని బయటకొచ్చి, పరారయ్యే ప్రయత్నం చేశాడు. అనుమానం వచ్చిన పోలీసుల్లో ఒకరు రాజేశ్ ముఖానికి ఉన్న ముసుగును బలవంతంగా లాగేశాడు. వెంటనే సమీపంలో మాటువేసిన పోలీసులు రాజేశ్‌యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ప్రతిఘటించినా వెరవకుండా..

అదే సమయంలో స్థానికులు పోలీసులపై దాడికి యత్నించారు. అయినా బెదరకుండా రాజేశ్‌ను అక్కడి నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మర్నాడు స్థానిక కోర్టులో హాజరుపరిచారు. డిసెంబర్ 9న వరంగల్‌కు తీసుకొచ్చారు. చొరవచూపిన విచారణ బృందాన్ని సీపీ అభినందించారు.

- మట్టెవాడ(వరంగల్)

పరిచయం

బి.బాబూరావు

ఏసీపీ క్రైం



పూర్తి పేరు : బొబ్బిళ్లపాటి బాబూరావు
హోదా : అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(క్రైం), వరంగల్ పోలీస్ కమిషనరేట్
వయసు : 51
తల్లిదండ్రులు: డానియేల్, వజ్రమ్మ
భార్య : స్వర్ణకుమారి
స్వస్థలం : గోసవీడు, ఖమ్మం జిల్లా
చదువు : ఎంకాం, ఎంఏ(తెలుగు)
నచ్చిన ప్రదేశం : స్వగ్రామం గోసవీడు
ఇష్టపడే వంటకాలు: గోంగూర పచ్చడి, పప్పు, నెయ్యి
నచ్చిన నేత : ఎన్‌టీఆర్

ఎస్ఐ నుంచి ఏసీపీ స్థాయికి..

బీఏ చదివి, సివిల్స్ రాయాలనుకున్నా.. కానీ అనుకున్నది ఒక్కటి.. అయ్యిందొక్కటి. అప్పట్లో ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ గ్రూప్‌లో మార్కుల మెరిట్‌పై బీఏలో సీటొచ్చేది. కానీ నాకు బీఏకు బదులు బీకాంలో సీటు వచ్చింది. దీనితో బీకాం పూర్తి చేసిన తర్వాత ఎంకాం చేశాను. ఆ తర్వాత 1991లో ఎస్ఐ ఎగ్జామ్స్ రాశాను. ఎంప్లాయిమెంట్ న్యూస్ వీక్లీలో ఆ రిజల్ట్ చూసుకున్నాను. కానీ రిజర్వేషన్ కేటగిరీలో నా నెంబర్ కనిపించలేదు. దీంతో ఎంతో బాధపడ్డాను. రిజల్టును మరింత పరిశీలనగా చూడగా ఓపెన్ కేటగిరీలో రెండో నెంబర్ ఉండడం ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగించింది. అలా సివిల్స్‌వైపు వెళ్లాల్సిన నేను పోలీసు శాఖలోకి అడుగుపెట్టాను. 1991లో ఎస్ఐగా తొలి పోస్టింగ్ చేర్యాలలో వచ్చింది. ధర్మసాగర్, సుబేదారి పోలీసు స్టేషన్లలో పనిచేశాను. 2009లో సీఐగా పదోన్నతి వచ్చింది. సీఐడీ విభాగంలోనూ పనిచేశాను. కాజీపేట సీఐగా, రైల్వే శాఖలో సీఐగానూ సేవలు అందించాను. 2017లో ఏసీపీగా ప్రమోషన్ వచ్చింది. ప్రస్తుతం వరంగల్ ఏసీపీ (క్రైం)గా పని చేస్తున్నాను.

- మట్టెవాడ

హలో పోలీస్

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని క్రైం విభాగం పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లు

పేరు	క్యాడర్	ఫోన్ నంబర్
బి.బాబూరావు	ఏసీపీ క్రైం	94910 89112
పి.డేవిడ్‌రాజు	ఇన్‌స్పెక్టర్	94910 89118
బి.వి.ఎస్.రావు	ఎస్ఐ	94934 32891
వి.రాజేందర్	ఎస్ఐ	98494 76225
ఎండి.హన్నాన్	ఎస్ఐ	88865 17564
ఎండీ.సాదుల్లాబాబా	ఎస్ఐ	94407 95350
ఎం.రాజు	ఎస్ఐ	90307 59158
పి.నర్సింగ్	ఎస్ఐ	94903 81143

'లా' పాయింట్...



ఐపీసీ 379

భారత శిక్షాస్మృతి పొందుపర్చిన చట్టమిది. ఉద్దేశ పూర్వకంగా ఎవరి వద్ద నుంచి చరాస్తి, విలువైన వస్తువులను అనుమతి లేకుండా తీసుకుంటే దొంగతనంగా పరిగణిస్తారు. ఇది ఐపీసీ 379 సెక్షన్ పరిధిలోకి వస్తుంది. దొంగతనం చేయాలన్న భావన కలిగి ఉండడం ఈ సెక్షన్‌లో ప్రధానంగా పరిగణిస్తారు. ఈ సెక్షన్ కింద నిందితులకు 3 సంవత్సరాల జైలుశిక్ష లేదా జరిమానా విధిస్తుంది.

- వరంగల్ లీగల్

ఇంటర్ విద్యార్థులకు ఊరట

వర్ధన్నపేట

ఈ విద్యా సంవత్సరం నుంచే గ్రేడ్‌ల విధానం అమలు

ఇంటర్ విద్యలో సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానం అమలు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. 2018 ఫిబ్రవరి 28 నుంచి నిర్వహించే ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష నుంచే కొత్త విధానం అమల్లోకి రానుంది. ఈ విద్యా సంవత్సరం ప్రథమ ఇంటర్ అభ్యసిస్తున్న విద్యార్థులు సాధించిన మార్కులను పరిగణలోకి తీసుకుని ఏడు రకాల గ్రేడ్‌లు కేటాయించనున్నారు.

ఇంటర్ బోర్డు కమిషనర్, కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంటర్ విద్యాశాఖాధికారులతో ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రకటన చేశారు. 2017-18 విద్యా సంవత్సరం నుంచి గ్రేడ్ విధానం అమలు కానుంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2018-19 విద్యా సంవత్సరం నుంచి గ్రేడ్ విధానం అమలు కానుంది. ఎ1, ఎ2, బి1, బి2, సి1, సి2, డి1 పాయింట్ల రూపంలో వెల్లడించనున్నారు. 91-100 మార్కులకు గ్రేడ్ ఎ1- 10 పాయింట్లు, 81-90 మార్కులకు ఎ2 9.0 పాయింట్లు, 71-80 మార్కులకు బి1 8.0 పాయింట్లు, 61-70 మార్కులకు బి2 - 7.0 పాయింట్లు, 51-60 మార్కులకు సి1-6.0 పాయింట్లు, 41-50 మార్కులకు సి2 5.0 పాయింట్లు, 35-40 మార్కులు వస్తే డి1 4.0 పాయింట్లు, 0-34 మార్కులు వస్తే అనుత్తీర్ణతగా ప్రకటించనున్నారు. విద్యార్థుల్లో పరీక్ష లంటే భయం, మార్కులు సాధించడంపై ఆందోళన, ఒత్తిడి తగ్గించే పద్దతి అమలుకు కార్యాచరణ ప్రారంభించారు. ఇప్పటికే 10వ తరగతిలో గ్రేడింగ్ విధానం అమలులోకి వచ్చింది. ఇప్పుడు ఇంటర్ విద్యలో ప్రవేశానికి అంకురార్పణ చేసింది.

గ్రేడింగ్ ద్వారా ప్రయోజనాలు ..

పోటీతత్వంలో ఒక్క మార్కు తక్కువైనా విద్యార్థుల్లో నిరాశ కలుగుతుంది. అది వారి ఆత్మవిశ్వాసంపై ప్రభావం చూపుతుంది. గ్రేడింగ్ విధానం వల్ల ఇక విద్యార్థులకు ఈ సమస్య ఉండదు. మార్కుల్లో కొద్దిపాటి వ్యత్యాసం ఉన్న కళాశాలల మధ్య పోటీ తగ్గుతుంది. తమది మొదటి ర్యాంకు అని చెప్పుకునే అవకాశం ఉండదు. భవిష్యత్తులో విద్యార్థుల ప్రతిభకు మంచి అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వ విద్య గ్రేడింగ్ ప్రభావంతో మంచి ఫలితాలు రానున్నాయి. 9 పాయింట్లపై మార్కులు సాధించే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ప్రధానంగా విద్యార్థుల ఆత్మహత్యలు తగ్గుతాయి. విద్యార్థులకు సెక్షన్ల మార్పుగోల తగ్గనుంది. విద్యార్థులు తోటి స్నేహితులతో ఒకటి, రెండు మార్కులు తగ్గినా ఆందోళన చెందకుండా ఉంటారు.

మార్కుల కోసం తీవ్ర ఒత్తిడి

ఇంటర్ విద్యార్థి ఉదయం 8.30 గంటలకు కళాశాలకు వచ్చి సాయంత్రం 4.30 గంటల వరకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. 8 గంటలకల్లా గంట భోజన విరామం తీసేస్తే 7 గంటలపాటు చదువులతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇంతచేసినా పరీక్షల్ల మార్కులు సరిగా రాలేదనే భావంతో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కార్పొరేట్ వ్యవస్థలో ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హాస్టల్, కళాశాలలో బలవంతంగా చదువులు వెల్లడిస్తున్నారని, ర్యాంకుల కోసం పోటీపి విద్యార్థులను చదివిస్తూ వారిని తీవ్ర ఒత్తిళ్లకు గురిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సంక్షిప్త వార్తలు



ల్యాబర్తి ఆకేరు వాగులో స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వర్ధన్నపేట, జనవరి 4: మండలంలోని ఆకేరు వాగులో ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా గురువారం తహసీల్దార్ కనకయ్య సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించి 12ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ప్రహరీ కూలి మృతిచెందిన గొర్రెలు

ప్రహరీ కూలి గొర్రెలు మృతి

రాయపర్తి, జనవరి 4 : మండలంలోని పెర్కవేడు గ్రామంలో గురువారం ఉదయం ప్రహరీ కూలీ నాలుగు గొర్రెలు మృతిచెందగా, మరో ఐదు గొర్రెలకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడు మామిండ్ల కొంరయ్య తన ఇంటి పక్కన ఉన్న నిమ్మల మల్లయ్య ప్రహరీని ఆనుకుని గొర్రెల మంద కోసం షెడ్డు వేసుకున్నాడు. ఉదయం ఒక్కసారిగా పునాది కుంగడంతో ప్రహరీ కూలీ గొర్రెల మందపై పడింది. దీంతో నాలుగు గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. సుమారు రూ. 45 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నెక్కొండ, జనవరి 4: మండలంలోని దీక్షకుంట గ్రామ సమీపంలోని క్రాస్ రోడ్డు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కాసుల రాము(25) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై నవీన్‌కుమార్ గురువారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. దీక్షకుంట గ్రామానికి చెందిన కాసుల సారయ్య, మణెమ్మ దంపతుల కుమారుడు రాము ద్విచక్రవాహనంపై నెక్కొండ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టాడు. ఆ ప్రమాదంలో తీవ్రగాయాలకు గురైన రామును చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.



రాము (ఫైల్)

మహిళా సమైక్య పనితీరును పరిశీలించిన హిమాచల్ బృందం

రాయపర్తి, జనవరి 4 : మండల కేంద్రంలోని స్వర్ణభారతి మహిళా మండల సమైక్య పనితీరును గురువారం హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మండల సమైక్య పొదుపులు, సమావేశాలు, హాజరుశాతం, సంఘాల పనితీరు, వారి ఆర్థిక లావాదేవీలను పరిశీలించారు. బ్యాంకులతో సంఘాలకు ఉన్న సంబంధాలతోపాటు పుస్తకాల నిర్వహణ కులంకుశంగా తెలుసుకున్నారు. సంఘాల బలోపేతంతో పాటు సంఘ సభ్యుల సామాజిక స్పృహ, వారి సేవలను అభినందించారు. గుప్పెడు బియ్యం పంపిణీ తదితర అంశాల పై వివరాలు తెలుసుకున్నారు. బృందంలో జాతీయ జీవనోపాదుల సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కుల్వేందర్‌సింగ్, భాగ్యవ్‌సింగ్, రవిప్రకాశ్, పద్మరాజ్, సత్యవేది, కళాదేవి, పూజిత తదితరులు 24మంది సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు సంఘాల బలోపేతంతో పాటు వారిజీవనప్రమాణ స్థాయిలో సైతం మార్పు వచ్చిందని, వారి యొక్క సంఘ సమావేశాలలో క్రమశిక్షణ, బకాయి లేని చెల్లింపులు తమకు నచ్చాయని, ఆర్థిక లావాదేవీలతో పాటు సామాజిక దృక్పథం కూడా ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఏవో పరమేశ్వర్, మేనేజర్ రేవతి, ఏపీఎం రమాదేవి, శోభ, అనిత, దేవేంద్ర, యాదగిరి, స్వామి పాల్గొన్నారు.



మండల సమైక్య సంఘాల పనితీరును తెలుసుకుంటున్న హిమాచల్ రాష్ట్ర బృందం

బిట్స్‌లో ముగిసిన ఉద్యోగ నియామకాలు

నర్సంపేట, జనవరి 4 : మండలంలోని లక్నెపల్లి శివారులో గల బిట్స్ కళాశాలలో జరిగిన ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ నిర్వహించిన ఉద్యోగ నియామకాలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్‌హరిహరన్ మాట్లాడుతూ గత 30ఏళ్లుగా దేశాభివృద్ధికి తోడ్పడుతున్న ఈ సంస్థ తమ కళాశాలలో ఉద్యోగ నియామకాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఉదయం 10గంటలకు బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఈసీఈ, ఈఈఈ, సీఎస్సీలో చదివే 170మంది విద్యార్థులు హాజరుకాగా హెచ్‌ఆర్‌బి తేజస్వా ఆన్‌లైన్ రాత పరీక్ష, హైక్యూ టెస్ట్ టెక్నికల్ టెస్టులు నిర్వహించి, క్వాలిఫై అయిన విద్యార్థులకు టెక్నికల్, హెచ్‌ఆర్ రౌండ్స్ కంపెనీ ఆఫీస్‌లో ఉంటాయని ఆమె తెలిపారు. కంపెనీ జాగ్రోల్ ప్రకారం కావాల్సిన అంశాలలో నైపుణ్యాలను ఫైల్ రౌండ్స్‌కు ముందు పెంపొందించుకోవాలన్నారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ మోహిద్ మాట్లాడుతూ ఈ నెల 6న కళాశాలో బీటెక్ చివరి సంవత్సరం చదివే సివిల్ విద్యార్థులకు రెహబోత్ సర్వేయింగ్ సంస్థ ఉద్యోగ నియామకాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిట్స్ చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఏవో సురేష్, మేనేజర్ యాదగిరి పాల్గొన్నారు.



ఆన్‌లైన్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులు ప్రతిభ కనబర్చాలి

దామెర, జనవరి 4 : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బండారు బాలనందం బాలసుధ జిల్లా ప్రతినిధి దండ్రె రాజమౌళి అన్నారు. మండలంలోని కొగిల్వాయి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఆసంస్థ ఆధ్వర్యంలో ప్రహేళిక, చిత్రలేఖనం, రంగోళి పోటీలను నిర్వహించారు. విజేతలకు మెమొంటోలతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బండారి సదానందం,రాజమౌళి, అశోక్, కృష్ణమూర్తి, సంధ్య, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

యువకుడి అరెస్ట్

కొడకండ్ల, జనవరి 4: మండలంలోని పాఖాల గ్రామంలో దేశబోయిన అయిలమల్లు అనే యువకుడ్ని అదే గ్రామానికి చెందిన కన్నెబోయిన మహిపాల్‌పై దాడిచేసిన కేసులో అరెస్టు చేసినట్లు ఎస్సై యెంబడి సత్యనారాయణ తెలిపారు. మండలకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ అరెస్టు చేసిన అయిలమల్లును తొర్రూరు కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతమయితే రౌడీషీట్‌లు తెరుస్తామని ఆయన హెచ్చరించారు.

'ఎన్ఎస్‌యూఐ బలోపేతానికి కృషి చేయాలి'

పరకాల, జనవరి 4: ఎన్ఎస్‌యూఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆసంఘం రాష్ట్ర ఇన్‌చార్జి మధుయాదవ్ తెలిపారు. గురువారం రాత్రి పరకాలలో బ్లడ్ డోనర్ మెంబర్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మార్క అభినయ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాలం అనిల్, కాకతీయ యూనివర్శిటీ అధ్యక్షుడు మధు, నాయకులు భానుప్రసాద్, వరప్రసాద్, వంశీ, ప్రశాంత్, లడ్డూ, భరత్, సూరజ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట

'మేదరి సమావేశాన్ని జయప్రదం చేయాలి'

నల్లబెల్లి, జనవరి 4: హన్మకొండలో ఈనెల 6న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మేదరి మహిళా సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం ప్రతినిధులు గురువారం మండలంలోని రుద్రగూడెంలో కుల మహిళలకు బొట్టుపెట్టుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు ప్రతాపగిరి సరితాశ్రీనివాస్, మస్న రవి, దేవేంద్ర, కమల, రమ, లక్ష్మి, విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.


బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న మహిళ

పబ్లిక్ వాయిస్

రోడ్డు మరమ్మతు చేయాలి


బొమ్మరబోయిన నగేశ్-పత్తిపాక

మండలంలోని పత్తిపాక నుంచి సాయిరెడ్డిపల్లి వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి రోడ్డుకు మరమ్మతు చేయించాలి. చెట్లు, ముళ్ల పొదలు దట్టంగా పెరిగిన కారణంగా ఈ రోడ్డు ప్రజలకు ఉపయోగ పడటంలేదు. గ్రామంలో తాగునీటి సమస్య నివారణకు ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించాలి. తాగు నీటి కోసం గతంలో నిర్మించిన మినీ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకొని వృథాగా ఉంటున్నాయి. నెక్కొండ నుంచి పత్తిపాకకు పక్కా రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాన్ని కల్పించకపోవడంతో నేటికీ ప్రజలకు కాలి నడకే శరణ్యం అవుతుంది.

-నెక్కొండ.

హలో.. హలో..




నర్సంపేట అధికారుల ఫోన్ నెంబర్లు

ఇన్‌చార్జి ఎంఈవో పూర్ణచందర్‌రావ్	9866568489
ఎంపీడీవో రమాదేవి	9849902174
ఏడీఏ శ్రీనివాసరావు	7288894754
ఏవో యాదగిరి	7288894755
ఏఈవో మెండ అశోక్	9133406899
ఆర్టీసీ డిపో మేనేజర్ విజయరావు	9959226052

మార్కెట్ ధరలు

నర్సంపేట మార్కెట్‌లో కూరగాయల ధరలు (కిలోకు)(రూ.లలో)



టమోట	రూ.10
బీరకాయ	రూ.40
బెండకాయ	రూ.15
చిక్కుడుకాయ	రూ.40
పచ్చి మిర్చి	రూ.30
క్యారెట్	రూ.40
దొండకాయ	రూ.20
వంకాయ	రూ.15
దోసకాయ	రూ.10
క్యాబేజీ	రూ.20
కాకరకాయ	రూ.30
ఆలుగడ్డ	రూ.15
గోంగూర కట్ట ఒకటి	రూ.05
కొత్తిమీర	రూ.100
పుదీన	రూ.75

- నర్సంపేట

ఆలయ దర్శనం

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు అమ్మ వారికి దూపదీప నైవేద్యం నిర్వహిస్తారు.

వారం రోజుల్లో పనులు చేపట్టి సమస్య లేకుండా చేస్తాం

పరిశీలనలో చైర్మన్ నాగెల్లి, కమిషనర్ మల్లిఖార్జునస్వామి

నర్సంపేట జనవరి 04 : నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన పబ్లిక్ టాయిలెట్‌ల కలుషిత నీరంతా ఇదే సెంటర్‌లోని కూరగాయల మార్కెట్ ఆవరణలోకి చేరుతోంది. దీంతో కూరగాయల వ్యాపారులు దుర్గంధ వాసనను భరించలేకపోతున్న సమాచారాన్ని తెలుసుకున్న నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణ గౌడ్, కమిషనర్ మల్లిఖార్జునస్వామి గురువారం సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించి, పరిశీలించారు. పెద్ద గుంటలో పబ్లిక్ టాయిలెట్ నీరు నిండడంతో దుర్వాసన రావడాన్ని వారు పరిశీలించారు. అలాగే మల్లంపల్లి రోడ్‌లో చాపలమార్కెట్ వద్ద ఎక్కడపడితే అక్కడ చేపల వ్యర్థాలను పారవేయడాన్ని పరిశీలించిన వారు చేపల అమ్మకందారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ముందు చేపల వ్యర్థ పదార్థాలను పారబోస్తే అమ్మకాలను నిలిపివేస్తామని హెచ్చరించారు. అలాగే ఇదే ప్రాంతంలోని జీబుల అడ్డా నుంచి దర్గా వరకు రోడ్డు గుండా మురికి నీరు ప్రవహించడాన్ని పరిశీలించారు. పబ్లిక్‌టాయిలెట్ నుంచి మల్లంపల్లి రోడ్డు పొడవునా పైపులైన్ వేసి అటు చేపల మార్కెట్‌లో అమ్మకందారులకు, రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులకు దుర్గంధ వాతావరణం లేకుండా చర్యలు తీసుకుంటామని చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, కమిషనర్ మల్లిఖార్జునస్వామిగౌడ్ తెలిపారు. వారం రోజుల్లో పైపులైన్ పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఆ ప్రాంత ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కూరగాయల వ్యాపారులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.


రోడ్డుపక్కన ఉన్న మురికి నీటి గుంతను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

ఏఎస్‌డబ్ల్యువో ఖాళీ కుర్చీకి విద్యార్థి సంఘాల వినతి

నర్సంపేట, జనవరి 04: నర్సంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ డివిజన్ అధికారి (ఏఎస్‌డబ్ల్యువో) కార్యాలయానికి విద్యారంగ సమస్యలపై చర్చించడానికి విద్యార్థి సంఘాల నాయకులు వెళ్లగా గురువారం కార్యాలయానికి అధికారి హాజరు కాకపోవడంతో ఖాళీ కుర్చీకి వినతి పత్రం అందజేసినట్లు ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు మంద నరేష్, ఏబీఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు బొట్ల నరేష్, దళిత విద్యావంతుల వేదిక అధ్యక్షుడు భట్టు సాంబయ్య, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకుడు సునిల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యోగక్షేమాలను చూడాల్సిన ఏఎస్‌డబ్ల్యువో వేళాపాలా లేకుండా విధులకు హాజరవుతున్నారని వారు ఆరోపించారు. డివిజన్‌లో ఐదు ఎస్సీ హాస్టల్స్ ఉన్నప్పటికీ ప్రతీ నెలా హాస్టళ్లను పరిశీలించడంతో పాటు మూడు పర్యాయములు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించాల్సిన అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, సాంఘిక సంక్షేమ డీడీ, ఉన్నతాధికారులు స్పందించి నర్సంపేటకు రెగ్యులర్ ఏఎస్‌డబ్ల్యువోను నియమించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు భరత్, సమీర్, సంపత్, ప్రశాంత్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.


ఏఎస్ఎస్‌డబ్ల్యువో ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎర్రజెండాతోనే దోపిడీ అంతం

ఖానాపురం, జనవరి4: ఎర్రజెండా పార్టీలతోనే దోపిడీ అంతమవుతుందని సీపీఎం మండల కార్యదర్శి ముంజాల సాయిలు అన్నారు. గురువారం అశోక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ సమాజం కోసం అలుపులేని పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో గాదరి మల్లయ్య అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, జనవరి 4: మండలంలోని మామిండ్లవీరయ్యపల్లె, నాగరాజ్‌పల్లె జంట గ్రామాల టీఆర్ఎస్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముత్యాల సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా మామిండ్ల అమరేందర్‌రెడ్డి, కార్యదర్శిగా ఏడాకుల మాధవ్, కోశాధికారిగా ముస్కు బుచ్చిరెడ్డి, సభ్యులను ఎన్నుకున్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో దోపిడీని అరికట్టాలి

న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లావుడ్య రాజు


సమావేశంలో మాట్లాడుతున్న రాజు

నర్సంపేట, జనవరి 04 : నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో అడ్తివ్యాపారులు, అధికారులు కుమ్మక్కై దోపిడీకి పాల్పడుతున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి లావుడ్య రాజు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌లో రైతులను అడ్తి వ్యాపారులు దోపిడీ చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రైతులు విక్రయించిన ఉత్పత్తులకు నూటికి రూ.5 వంతున కమీషన్ తీసుకుంటూ రైతులను అడ్తి వ్యాపారులు దోపిడీ చేస్తున్నారన్నారు. మార్కెట్‌లో రైతులకు సరైన మద్దతు ధర లభించడం లేదని జీరో వ్యాపారం కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడ అశోక్, వీరన్న, వెంకన్న, అడ్డూరి రాజు, నర్సింహస్వామి, సారంగం, మంగన్న, ప్రదీప్, నర్సన్న, సాంబయ్య, లింగన్న, వీరారెడ్డి, సంపత్, బిజ్జ, కృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

నర్సంపేట జనవరి 04 : టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు, పట్టణ కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పట్టణంలోని పేదలకు నివాస స్థలాలు, రెండు పడకల ఇళ్ల నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల గడిచిపోతున్నా పేదలకు డబుల్ బెడ్‌రూంలు, పేదలకు ఇంటి స్థలాలు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ధర్నా అనంతరం ఆర్డీవో రవికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకుడు మోటం సురేష్, యాకయ్య, సదానందం, జమున, మల్లేష్, ప్రమీల, చంద్రకళ, నీల, సాంబయ్య, నిర్మల, నరేష్, రాజేష్, ఖాజా, బాబా పాల్గొన్నారు.



ఆర్డీవో రవికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

పరకాల

టీఆర్ఎస్‌వి నూతన కమిటీల ఎన్నిక

పరకాల రూరల్: మండలంలోని నార్లాపూర్, వెంకటేశ్వర్లపల్లి, పులిగిల్లలో టీఆర్ఎస్‌వి నూతన కమిటీలను ఎన్నుకున్నామని టీఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ పోచంపెల్లి రఘుపతి పేర్కొన్నారు. నార్లాపూర్ టీఆర్ఎస్‌వి అధ్యక్షుడిగా చేపూరి వంశీ, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, పులిగిల్ల టీఆర్ఎస్‌వి అధ్యక్షుడిగా బొల్లె సురేష్, ప్రదాన కార్యదర్శిగా మధూకర్, వెంకటేశ్వర్లపల్లి టీఆర్ఎస్ అధ్యక్షుడిగా కడారి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మస్తీలను ఎన్నుకున్నామన్నారు.కార్యక్రమంలో నార్లాపురం సర్పంచ్ పిల్లల తిరుపతి, ఎంపీటీసీ రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సమ్మయ్య, రమేష్, పులిగిల్ల సర్పంచ్ రాజిరెడ్డి, నిర్మల తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏఈవోల తీరుపై మండిపడ్డ మండల సర్వసభ..

ఆత్మకూరు,జనవరి4: రైతులకు అందుబాటులో ఉండి సూచనలు, సలహాలు అందించాల్సిన ఏఈవోలు అడ్రస్ లేకుండా పోవడంపై మండల సర్వసభ సభ్యులు మండిపడ్డారు. గురువారం మండల సర్వసభ సమావేశం ఎంపీపీ గోపు మల్లికార్జున్ అధ్యక్షతన జరిగింది.సభలో ఎంపీటీసీలు కమలాపురం, జయప్రద,విజయ, సుదర్శన్‌గౌడ్, వ్యవసాయశాఖ అధికారి లేరు, ఉన్న ఏఈవో కార్యాలయానికి రారని వారి అడ్రస్ కోసం రైతులు తిరుగుతున్నారని ఆరోపించారు. వారు స్థానికంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి వ్యవసాయాధికారి నాగరాజును జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి అన్నారు. రైతులకు అందుబాటులో ఏఈవోలు ఉండే విధంగా చూడాలని ఎంపీటీసీలు కోరారు.

అంగన్‌వాడీ సెంటర్స్ ఎందుకు తనిఖీలు చేయడం లేదని జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి, ఎంపీటీసీలు బొందమ్మ, సుదర్శన్‌గౌడ్,



ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్‌ను నిలదీస్తున్న జడ్పీటీసీ సంజీవరెడ్డి

సర్పంచ్‌లు సరోజన, శారద, రమ సూపర్‌వైజర్లను నిలదీశారు. వారు తనిఖీలు చేస్తామని, విద్యార్థులకు పౌష్టికాహారం అందేవిధంగా చూస్తామన్నారు.

జాతరకు నిధులు వచ్చాయా.., రాలేదా..?

- ప్రజా ప్రతినిధులకు ఎందుకు చెప్పడం లేదని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్‌ను జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి, ఎంపీటీసీలు జయప్రద, రమేష్‌ను నిలదీశారు. అగ్రంపహాడ్ సమ్మక్క - సారలమ్మ జాతర పనులపై ఎందుకు ఇంత నిర్లక్ష్యమన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారన్నారు. పెద్దాపురంలో మంచినీటి పైప్‌లైన్‌ను పగులగొట్టి కాంట్రాక్టర్ మిషన్ భగీరథ పైపులను ఇష్టారాజ్యంగా వేస్తున్నారని పెద్దాపురం ఎంపీటీసీ రమేష్‌ని ఏఈ సతీష్‌ని ప్రశ్నించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు నిర్మాణం చేయిస్తున్నారని ఎంపీపీ గోపుమల్లికార్జున్ ఏఈని అడిగారు. నాగయ్యపల్లి పాఠశాలలో వాటర్ ట్యాంకు నిర్మించవద్దని సర్పంచ్ రమ అధికారులను కోరింది. పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఆరోపించారు. సమావేశంలో జడ్పీటీసీ సంజీవరెడ్డి, ఎంపీపీ గోపు మల్లికార్జున్, ఎంపీడీ వో నర్మద, సూపరింటెండెంట్ నిర్మల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, ఏఈలు నల్ల సుధాకర్, సతీష్, ఎంఈవో సారయ్య అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

శాయంపేట, జనవరి 4: మండల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను తహసీల్దార్ వెంకటభాస్కర్, ఎంఈవో సుజన్‌తేజ, ఎంపీపీ బాసని రమాదేవి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సామల పట్టాభీ గురువారం ఆష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంతో పీఆర్టీయూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి బందెల మహేందర్, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి శారున్, జిల్లా ఉపాధ్యక్షులు మధు, మంత్రి శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉమాదేవి, రమేష్, సుధాకర్, రాజిరెడ్డి, రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నుల పంపిణీ

శాయంపేట, జనవరి 4: మండలంలోని పెదకోడెపాకలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు ఇర్సవడ్ల రాజు జన్మదినం సందర్భంగా గురువారం విద్యార్థులందరికి రూ. 15వందల విలువ గల పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ , రంగారెడ్డి, సదయ్య, సదానందం, రాజేష్, మొగిలి, కిషన్, సతీష్‌కుమార్, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

'మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలి'

శాయంపేట, జనవరి 4: మండలంలోని కాట్రపల్లిలో నిర్మాణం పూర్తి అయిన మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ గ్రామంలో 200 మరుగుదొడ్లు నిర్మాణంలో ఉన్నాయని పూ ర్తయిన వాటికి ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిర్మించిన మరుగుదొడ్లను చూ డకుండా పోతున్నారని అడిగితే నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారన్నారు. అధికారు లు స్పందించి బిల్లులను చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

'దళితులను మోసం చేస్తున్న ప్రభుత్వం'

శాయంపేట, జనవరి 4: ప్రభుత్వం దళితులను మోసం చేస్తుందని మాదిగ యువసేన మండల అధ్యక్షుడు పెంబర్తి భరత్‌చంద్ర మండిపడ్డారు. గురువారం భరత్‌చంద్ర విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో దొరల పాలనా సాగుతుందని రాష్ట్రం ఏర్పడితే మాదిగల జీవితాలు బాగుపడుతాయని ఆశతో మందకృష్ణ మాదిగ ఉద్యమం చేస్తే రాష్ట్రం ఏర్పడిన నుంచి మాదిగలకు అన్యాయం జరగుతూనే ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, సుమన్, నవీన్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరపంచాయతీ స్వచ్ఛతపై పర్యవేక్షణ



నగరపంచాయతీలో స్వచ్ఛతపై పర్యవేక్షిస్తున్న అధికారులు

పరకాల, జనవరి 4: పరకాల నగరపంచాయతీ ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రంలోని అన్ని పురపాలకాల్లో స్వచ్ఛతపై అవలంబిస్తున్న పనితీరుపై ఉన్నతాధికారులు గురువారం పర్యవేక్షించారు. పూర్తిస్థాయి సమాచారంతో సంబంధించిన డాక్యుమెంట్‌ను సిద్ధపరుచు నిమిత్తం రెండు రోజులపాటు పర్యవేక్షణ చేయనున్నారు. శానిటరీ, స్వచ్ఛత, అభివృద్ధి పనుల డాక్యుమెంట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2018టీం సభ్యులు సీనియర్ అధికారి సునీల్‌గౌడ్, భరత్‌కుమార్ తో పాటు నగరపంచాయతీ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

డీడీలు అందించాలి..

పట్టణంలోని ఇళ్ల కొనుగోలు, ఆస్తిమార్పిడీ కోసం సంబంధించిన రుసుమును డీడీ రూ పంలో సబ్‌రిజిస్ట్రార్‌కు అందించాలని నగరపంచాయతీ కమిషనర్ ఈసంపెల్లి జోనా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో ఇళ్ల కొనుగోలు చేయువారు రిజిస్ట్రేషన్‌తో పాటు కార్యాలయంలో చెల్లించాల్సిన పన్నును డీడీ రూపంలో మార్కెట్ విలువపై 5శాతాన్ని సబ్‌రిజిస్ట్రార్‌కు అందించాలని సూచించారు.

కాంగ్రెస్ సేవాదళ్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నాగరాజు

పరకాల రూరల్, జనవరి 4: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చర్లపల్లి గ్రామ కమిటీ అద్యక్షుడిగా గంగారం నాగరాజును నియమిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్ గురువారం ఒక ఉత్తర్వులో పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేసిన నాగరాజును ఈ పదవిలో నియమిస్తున్నామన్నారు. నాగరాజు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, ఉమ్మడి జిల్లా అద్యక్షులు దారబోయిన వీరస్వామి యాదవ్, పరకాల మండల అధ్యక్షుడు నలుబాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ

దామెర, జనవరి 4: విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ-2018 ఆవిష్కరణ 6న జరుగుతుందని జిల్లా డివిజన్ అధ్యక్షుడు జన్ను ఆగయ్య తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని మిట్టు కాంపౌండ్ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ భవనంలో నిర్వహించనున్న ఆవిష్కరణ కార్యక్రమానికి చాలామంది హాజరుకావాలన్నారు.

'ప్రజలను మోసం చేసేందుకే డివిజన్ ప్రకటన'

పరకాల, జనవరి 4: ప్రజలకు దూరం అవుతున్నానని గ్రహించి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని మోసం చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నోట రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయించారని వైఎస్సార్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొచ్చు భాస్కర్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని అమరధామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం బొచ్చు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సంవత్సరం పాటు ప్రజలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఉద్యమిస్తే స్థానిక ఎమ్మెల్యే టెక్స్‌టైల్ పార్కు ప్రారంభంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుచే డివిజన్ ప్రకటించి చేతులు దులుపుకున్నారన్నారు. 4నెలలు గడుస్తున్నా ఎలాంటి ఏర్పాట్లు జరగడంలేదన్నారు. కాంట్రాక్టులు, అధికారపార్టీపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని విమర్శించారు. కార్యక్రమంలో పురుషోత్తం, కార్తికేయ, దిలీప్, మహేష్, శాంతికుమార్ పాల్గొన్నారు.

'వడ్డీలేని రుణాలను వినియోగించుకోవాలి'

గీసుగొండ, జనవరి4: నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలను ఆయా కుటుంబాలు వినియోగించుకోవాలని సర్వోదయ యూత్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ పల్లెపాటి దామోదర్ అన్నారు. మనుగొండ, మచ్చాపూర్‌కి చెందిన 20 మందికి ఒక్కొకరికి రూ.35 వేల చొప్పున ఆయన వడ్డీలేని రుణాలను గురువారం మనుగొండలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో పేదలను అన్ని రకాలుగా ఆదుకొనేందుకు పలు సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముంత కళావతి, ఎంపీడీవో సాయిచరణ్, సర్పంచ్ మురళి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారావు, నాయకులు రాజయ్య, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న 'ఇనగాల'

గీసుగొండ, జనవరి 4: శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి గురువారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పీసీసీ సభ్యుడు సూరం రంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు ఓనారెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కల్యాణి, జిల్లా కార్యదర్శి రామష్ణారెడ్డి, మండల కార్యదర్శి ప్రభాకర్, నాయకులు కట్టయ్య, రాజు, రఘు, రాము, భరత్ తదితరులు ఉన్నారు.

ఓడీఎఫ్ గ్రామంగా లక్ష్మీపురం



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న అధికారులు

పరకాల రూరల్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించుకున్న లక్ష్మీపురాన్ని ఓడిఎఫ్ గ్రామంగా అధికారులు గురువారం ప్రకటించారు. లక్ష్మీపురంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసుకున్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ నర్సింహస్వామి మాట్లాడుతూ గ్రామంలో వంద శాతం పూర్తి చేసుకొని ఓడిఎఫ్‌గా లక్ష్మీపురాన్ని ప్రకటించినందుకు సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో మొత్తం 360 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా అన్ని పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో సునీత, ఎంపీటీసీ శ్రీనివాస్ సునీత, ఐకేపీ ఏపీయం క్రాంతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

'హద్దులు మీరితే కఠిన చర్యలు'

దామెర,జనవరి 4 : ప్రభుత్వ భూములకు ఏర్పాటుచేసిన హద్దులను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తహసీల్దార్ సరిత హెచ్చరించారు. ఇందులో భాగంగా మండలంలోని ఒగ్లాపూర్‌లోని సర్వే నెంబర్ 115 చెరువు శిఖంలోని ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేశారు. ఒగ్లాపూర్‌లోని ప్రభుత్వ భూములను ఎవరు కూడా అన్యాక్రాంతం చేయవద్దన్నారు. ఆయా ప్రభుత్వ స్థలాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు, నిర్మాణాలు చేయవద్దని పేర్కొన్నారు.

నర్సంపేట
నర్సంపేట - చెన్నారావుపేట - దుగ్గొండి
నల్లబెల్లి - ఖానాపురం- నెక్కొండ
ఆంధ్రజ్యోతి 5
వరంగల్ రూరల్ • శుక్రవారం
5 జనవరి 2018
www.andhrajyothy.com

'టీఆర్ఎస్ నాయకులకే కార్పొరేషన్ రుణాలు'

నర్సంపేట జనవరి 04: ఎస్సీ కార్పొరేషన్ రుణాలను అధికార పార్టీ నాయకులకే ఇప్పిస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బూర సుమన్‌గౌడ్ అన్నారు. నర్సంపేటలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 100యూనిట్లు మంజూరయ్యాయన్నారు. అర్హులైన నిరుపేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రశాంత్, అశోక్, రాజు, రవీందర్, రహీం, తోట అశోక్, అక్బర్, అజార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుమన్

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు

చెన్నారావుపేట జనవరి 4 : మండలంలోని లింగగిరి, మగ్దుంపురం గ్రామాల్లో వారం రోజులు పాటు నర్సంపేట డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం గురువారం కొనసాగింది. క్యాంపులో భాగంగా విద్యార్థులు హరితహారం, మద్యపానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై విద్యార్థులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలకు నీళ్ల పోయడం జరిగింది. అలాగే మగ్దుంపురంలో మద్యపానంపైన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐసీడీఎస్ పీవో మహేందర్‌రెడ్డి, సీడీపీవో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గణేష్, కేదారి అరుణ, ఎండీ నిజాముద్దీన్, పెండెం రాజేష్ , బైరగోని రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

దుగ్గొండి, జనవరి4: మండలంలోని బందంపల్లిలో ఉపాధి హామీ పథకంలో శ్మశానవాటిక అభివృద్ధికి రూ.10.35 లక్షలు మంజూరు కాగా గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుంటి పల్లవి, సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ పూలమ్మ, ఈవోపీఆర్డీ ఖాజామైనొద్దిన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్, శంకేసి కమలాకర్, కొల్లూరి రాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



బందంపల్లిలో శ్మశాన వాటిక పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నల్లబెల్లి, జనవరి 4 మండలంలోని బోల్లోనిపల్లెలో వివిధ పార్టీలకు చెందిన 25మంది గురువారం హన్మకొండలోని కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో పోలుదాసరి సురేష్, నరేష్, ప్రశాంత్, భూస సురేష్, నరేష్, సిద్ద సాంబయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మురళీధర్, మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వైనాల అశోక్, కార్తీక్, గ్రామ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, ఉపసర్పంచ్ రవీందర్, శ్రీనివాస్, సుధాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వార్తలు

ఆరె సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నల్లబెల్లి, జనవరి 4: జమ్మికుంటలో ఈనెల 7న నిర్వహించే ఆరె, ఆరెక్షత్రియ, ఆరె మరాఠా యువజన ఐక్య వేదిక సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆ సంఘాల నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కుసుంబ రమపతి, నాంపెల్లి వీరన్న, రాజు, బాబురావు, నర్సింగరావు, మల్లయ్య, క్రాంతికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ధర్నా

నర్సంపేట జనవరి 04 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట బస్టాండ్ సమీపంలోని ప్రధాన రోడ్డుపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, వెంకటేశ్వర్‌రావు, విజయ్, ఈదునూరి కవిత, రాజశేఖర్, యాకుబ్, శోభన్‌బాబు, వీరస్వామి, బాబు, రవి, అఖిల్, గణేష్, అజయ్, రాజ్‌కుమార్, చందు, అరుణ్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

నర్సంపేట టౌన్ జనవరి 04 : నర్సంపేటలో ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి యాకయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆరెపెల్లి బాబు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మంద ప్రకాశ్, బాబు, బరిగెల అయిలయ్య, వెంకన్న, సమ్మయ్య, దేవేందర్, తడుగుల రాజు, యాకుబ్ పాల్గొన్నారు.

నాలుగో విడత మిషన్ కాకతీయలో 11 చెరువులు

దుగ్గొండి, జనవరి4: మండలంలో మిషన్ కాకతీయ పథకం నాల్గవ విడతలో 11 చెరువులకు రూ.కోటి 50 లక్షలు మంజూరయ్యాయని నీటిపారుదల శాఖ ఏఈ సంతోష్‌కుమార్ గురువారం తెలిపారు.

మండలంలోని తిమ్మంపేటలోని రాయికుంటకు రూ.20లక్షలు, నాగయ్యకుంటకు రూ.14.96 లక్షలు, తుమ్మలకుంటకు రూ.14.66లక్షలు మహ్మదాపురంలోని బుచ్చిరాములుకుంటకు రూ.11.80లక్షలు, పేరుమళ్లకుంటకు రూ.13.15 లక్షలు, రేబల్లేలోని పాసికుంటకు రూ.14.40 లక్షలు, చాపలబండ మదిర శివారులోని మదురకుంటకు రూ.8.10లక్షలు, నాచినపల్లిలోని పుచ్చకాయలకుంటకు రూ. 21.85 లక్షలు, లక్ష్మీపురంలోని జెరుపోతుల మాటుకు రూ.23.10 లక్షలు, రేకంపల్లిలోని కొత్తకుంటకు రూ.9.98 లక్షలు, దుగ్గొండిలోని మల్లికుంటకు రూ.15.85 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన

దుగ్గొండి, జనవరి4: మండలంలోని తొగర్రాయిలో గురువారం ఎంపీడీవో పల్లవి, ఈవోపీఆర్డీ ఖాజామైనొద్దిన్, సూపరింటెండెంట్ భాస్కర్ మరుగుదొడ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ కుటుంబంలో మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి, జనవరి4: మండలంలోని రుద్రగూడెం, నారక్కపేటలో అధికారుల బృందం ఇంటింటా మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో బాబు, సర్పంచ్‌లు మంగ్యానాయక్, రామారావు, ఈవోపీఆర్డీ హరిప్రసాద్, ఏపీవో రాజిరెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సీఏలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట జనవరి04: మండలంలోని బోజేర్వులో మరుగుదొడ్ల నిర్మాణాలను ఏపీఎం ఈశ్వర్, అధికారులు పరిశీలించారు. అనంతరం చెన్నారావుపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా రైతు, ఉత్పత్తి సంఘాలకు ఎస్‌బీఐ బ్యాంకులో ఖాతాలను ప్రారంభించారు. మహిళలు పొదుపు రంగంలో ముందుండాలని బ్యాంకు మేనేజర్ సూచించారు. కార్యక్రమంలో సీసీ వెంకటేశ్వర్లు, శరత్‌బాబు, హైమ పాల్గొన్నారు.

'జయముఖి'లో స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన

చెన్నారావుపేట జనవరి04 : మండలంలోని మగ్దుంపురం జయముఖి కళాశాలలోని గురువారం కంప్యూటర్ సైన్స్ ఈసీఈ చదువుతున్న విద్యార్థులకు సెల్ఫోన్ ఎసెన్షియల్ ఫర్ బిజినెస్ ఫర్ స్పెషలిస్ట్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల సంయుక్త కార్యదర్శి టీవీఆర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అమేజాన్, ఫ్లిప్‌కార్డు, బ్యాంకు తదితర రంగాల్లో ఉద్యోగాలు పొందడానికి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ట్రెయినర్స్ భువనేశ్వర్ ఫియాష్, డైరెక్టర్ రంగయ్య, ప్రిన్సిపాల్ లోకనాధరావు, టీపీవో శ్రావణ్‌కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

'వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి'



కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న వైద్యులు

ఖానాపురం, జనవరి4 : ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి విపిన్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అశోక్‌నగర్‌కు చెందిన గడ్డం మౌనికకు సాధారణ ప్రసవం చేసి, బాలింతకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు. ఇప్పటి వరకు 12 మందికి కేసీఆర్ కిట్లు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు ప్రేమలత, విరజ, ఏఎన్ఎం కనకలక్ష్మి, రజని, విజయ, విజయరాణి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, సుజాత, బీటీ పాల్గొన్నారు.

'సీపీఎస్ ఉద్యోగుల దీక్షలను జయప్రదం చేయాలి'



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చెన్నారావుపేట జనవరి04: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 7న తెప్సా ఆధ్వర్యంలో గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయాత ధర్మదీక్షను జయప్రదం చేయాలని తెప్సా మండల అధ్యక్షుడు శీలం మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బోజేర్వు, పాపయ్యపేట, ఎల్లాయిగూడెం, అమీనాబాద్ గ్రామాల్లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నాగేందర్, రమ, సువర్ణ, రాజు, రమణ, లక్ష్మీనారాయణ, నాగేందర్ పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో ఎన్ఆర్ఐ రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు

నర్సంపేట జనవరి 04 : పట్టణంలోని రాజరాజేశ్వర అనాథాశ్రమంలో టీఆర్ఎస్ యూకే ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథాశ్రమంలోని పిల్లల మధ్య కేక్ కట్ చేశారు.



రాజ్‌కుమార్ జన్మదిన వేడుకల్లో ఆటో యూనియన్ నాయకులు

ఈ సందర్భంగా రాజ్‌కుమార్ ఆశ్రమానికి రూ.15వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు కల్లెపెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి ఇగ్గ రవి, సత్యం, ఆవునూరి రవి, సుభాష్, భిక్షపతి, ఉపేందర్, నాగరాజు, ఇస్రసకుమార్, శ్రీను, రాజు, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి, జనవరి 4: ఎన్ఆర్ఐ టీఆర్ఎస్ సెల్ అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను గురువారం, వెంకటాపురం, గిర్నిబావి, దుగ్గొండి గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. దుగ్గొండిలో సర్పంచ్ చందన, వెంకటాపురంలో యంగ్ స్పిరిట్ యూత్ అసోషియేషన్, గిర్నిబావిలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు జరిపి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోడెం విద్యాసాగర్, యాదగిరి సుధాకర్, పాలడుగుల శివ, పొగాకు బాలకృష్ణ, దేవేందర్, రాజు, కిశోర్, మల్లేశం ప్రవీన్, రమేశ్, నర్సింహరావు, ప్రసాదులు పాల్గొన్నారు.

జాగృతిలో మహిళలకు ముగ్గుల పోటీలు

చెన్నారావుపేట జనవరి4 : మండలంలోని పాతమగ్దుంపురంలోని జాగృతి విద్యానికేతన్‌లో సంక్రాంతి పర్వదినాన్ని గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రాంరెడ్డి విజేతలకు ప్రథమ బహుమతి అమూల్యకు రూ.3516, ద్వితీయ బహుమతి రజితకు అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సత్యనారాయణ, సంతోష్, మహేష్, విజయ, శ్రీలత, దేవి పాల్గొన్నారు.

7న రంగవల్లి పోటీలు

చెన్నారావుపేట జనవరి04: మండల కేంద్రంలోని సిద్దార్థ పాఠశాలలో 7న మహిళలకు రంగవల్లి పోటీలను నిర్వహించనున్నట్లు విద్యా సంస్థల అధినేత కంది గోపాల్‌రెడ్డి గురువారం తెలిపారు. మొదటి బహుమతి రూ. 2000, ద్వితీయ రూ.1500, తృతీయ రూ.1000 విలువ చేసే చీరెలను అందిస్తామన్నారు. రూ. 500 కన్సోలేషన్ బహుమతులను అందిస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు సెల్‌నెంబర్ 9908842834కు సంప్రదించాలన్నారు. హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

నారుమళ్లపై చలి ప్రభావం

ఖానాపురం, జనవరి4: చలిరూపంలో అన్నదాతలపై మరోమారు ప్రకృతి పంజా విసురుతోంది. రబీ సీజన్ ప్రారంభం కావడంతో వేలాది రూపాయలు వెచ్చించి వరి నారుమళ్ల వేసిన అన్నదాతల ఆశలపై చలిప్రభావం నీళ్లచల్లింది. మండలంలోని పాకాల ఆయకట్టు పరిధిలో రబీ తైబందీ, బావులు, బోర్ల వద్ద, కుంటల సమీపంలో రైతులు వరి సాగు చేపట్టారు. ఖరీఫ్‌లో తెగుళ్ల ప్రభావంతో రైతులు తీవ్రనష్టాన్ని చవిచూశారు. రబీలోనైనా పంటలు పండించుకుందామంటే పోసిన నారుమడులు చలికి సరిగా ఎదగడంలేదు. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

జంగా రాఘవరెడ్డి పరామర్శ

రాయపర్తి, జనవరి 4 : మండలంలోని మహబూబ్‌నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పెండ్లి మహేందర్‌రెడ్డి మాతృమూర్తి కొంరమ్మ(80) బుధవారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి గురువారం కొంరమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహేందర్‌రెడ్డిని పరామర్శించారు. వారితో వెంకన్న, ఖాజామియా, జయిపాల్‌రెడ్డి, భగవాన్ ఉన్నారు.



అంత్యక్రియల్లో పాల్గొన్న జంగా

సమ్మక్క సారలమ్మ పాటల సీడీ ఆవిష్కరణ

వర్ధన్నపేట, జనవరి 4: మండల కేంద్రానికి చెందిన రచయిత లింగాల రవీందర్‌బాబు రాసిన సమ్మక్క సారలమ్మ పాటలు సీడీని ఈఎస్‌ఐ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జీ. శ్రీనివాసులు లేబర్ కాలనీలోని ఈఎస్‌ఐ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ పాటలను రచించడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ వ్యాధులతో బాధపడుతుండగా ఎన్ని పూజలు నయంకాకపోవడంతో సమ్మక్క సారలమ్మ జాతరకు కుటుంబాలకు కలిసి వెళ్లే తీరును ఈ పాటలో వివరించారన్నారు. కార్యక్రమంలో ఈఎస్‌ఐ కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు యువతకు చేసిందేమి లేదు

ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గాదగోని రవి

రాయపర్తి, జనవరి 4 : యువజన వ్యతిరేక విధానాలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు, జిల్లా కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గురువారం మండలకేంద్రంలో మండల నాయకుడు కాగితం వెంకన్న అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ఉత్పత్తి రంగంలో ప్రధాన భూమిక యువతదని, అలాంటి యువత నేడు ఎలాంటి ఉత్పత్తిలో భాగస్వామిగా లేకుండా ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 2 లక్షల 50వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి ఈనెల 7న గీసుకొండ మండలకేంద్రంలో జిల్లా యువజన మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు మంద రవి, సుల్తాన్ సారయ్య, బీరెల్లి ఎల్లయ్య, మంద వీరస్వామి, నాగయ్య, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాదగోని రవి

ఇంటర్వ్యూ

ఈ పాస్ మిషన్లతో రైతులకు మేలు



అడప కవిత, ఏవో, రాయపర్తి

ప్ర : మండలంలో ఎన్ని ఎరువుల షాపులు ఉన్నాయి. మిషన్లు ఇచ్చారా.

జ: మండలంలో 17 షాపులు ఉన్నాయి. అన్ని షాపులకు మిషన్లు అందజేశాం.

ప్ర : ఈ పాస్‌పై ఎరువుల దుకాణాదారులకు శిక్షణ ఇచ్చారా.

జ: ఈ పాస్ యంత్రాల పనితీరుపై శిక్షణ ఇచ్చాం.

ప్ర : ఎప్పటి నుంచి ప్రారంభించారు.

జ: ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1నుంచి అధికారికంగా అమల్లోకి వచ్చింది.

ప్ర : ఈ పాస్ మిషన్లతో రైతులకు ఎలాంటి లాభం చేకూరుతుంది.

జ: ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలో లాభం, ఇచ్చే ఎరువుల్లో అక్రమాలకు తావు ఉండదు.

-రాయపర్తి

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

సంగెం, జనవరి 4 : మండలంలోని నల్లబెల్లికి చెందిన మామిండ్ల బాబు ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధం కావడంతో ప్రభుత్వం నుంచి అందిన చెక్కును ఆర్డీవో మహేందర్‌జీ బాధిత కుటుంబానికి అందజేశారు. గురువారం సంగెం తహసీల్దార్ కార్యాలయంలో బాబుకు రూ.5వేల చెక్కును అందజేసి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, డీటీ రాజ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రబీలో భూసార పరీక్షలు



భూసార పరీక్షలు నిర్వహిస్తున్న ఏఈవో రాజన్న

వర్ధన్నపేట, జనవరి04: మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో రబీ సీజన్‌లో భాగంగా గురువారం ఏఈవో రాజన్న ఆధ్వర్యంలో భూసార పరీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులను వాడినట్లయితే అవసరమైన ఎరువులు వాడడంతో పెట్టుబడులు తగ్గడంతో పాటు మొక్కకు అవసరమైన పోషక ఎరువులు లభించి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

'సంక్షేమ పథకాలే టీఆర్ఎస్‌లో చేరేలా చేస్తున్నాయి'



కొలన్‌పెల్లిలో వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరుతుకున్న కార్యకర్తలు

రాయపర్తి, జనవరి 4 : సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాల తీరును చూసే టీఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల వారిని చేరేలా చేస్తున్నాయని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీనుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొలన్‌పెల్లిలో వివిధ పార్టీలకు చెందిన 10మంది కార్యకర్తలు దేవేందర్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని టీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం అనిమిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజా నాయకుడని నిత్యం ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాయకత్వం వైపు ఆకర్షితులై వస్తున్నారన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు భారీ మెజార్టీతో కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిస్తారన్నారు. పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తను ఎమ్మెల్యే ఎర్రబెల్లి ఆదేశాల మేరకు కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, రంగు కుమార్, ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ ఆలకుంట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. హలో..



రాయపర్తి మండల వీఆర్వోల నెంబర్లు

ఎల్లయ్య	కొండాపురం	9963171962
ఎస్. రాజు	పెర్కవేడు	9542193771
బి. అశోక్	గట్టికల్	9603426026
బి.చందర్	తిర్మలాయపెల్లి	8688106730
ఎండీ. షమీనా	కొత్తూరు	9550130450
ఆర్. యాకన్న	మైలారం	9701575210

పబ్లిక్ వాయిస్

దొనబండ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చాలి



మహ్మద్ రాజమహ్మద్, పెర్కవేడు

పెర్కవేడు నుంచి ల్యాబర్తికి వెళ్లే దొనబండ రోడ్డు కంకర రాళ్లతో తేలి నరకప్రాయంగా మారింది. వ్యవసాయదారులు తమ పొలాలకు వెళ్లాలంటే రహదారి సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనాలు రాకపోవడంతో కూలీలు రావడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే సీసీ రోడ్డు వేయాలి.

-రాయపర్తి

'ఆడపిల్లలపై అఘాయిత్యాలను ఆపాలి'

సంగెం, జనవరి 4: రాష్ట్రంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి అన్నారు. గురువారం మండలంలోని కుంటపల్లిలో మండలి ఐలయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నారులపై అత్యాచారం చేస్తూ హత్యలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మహిళలపై యాసిడ్ దాడులు చేస్తూ ఆయుధాలతో అంతం చేస్తున్నారన్నారు. బెల్టు షాపులను గ్రామాల్లో నిర్వహించకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలను తీసుకోవాలన్నారు. జన సంచారం లేని ప్రాంతాల్లో మద్యం షాపులను నిర్వహించే విధంగా అధికారులు నిర్ణయాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇస్మాయిల్, దామోదర్, రాంచందర్, సాంబయ్య, ఎల్లగౌడ్, బాలకొమురుమల్లు, సోమిడి రవి, ఐలయ్య, జంపయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు

పర్వతగిరి, జనవరి 04: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆసంఘం జాతీయ నాయకుడు డా.సంకినేని వెంకట్ మాదిగ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం చేస్తున్న మందకృష్ణను అక్రమంగా అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించిందన్నారు. ఉద్యమాలను కేసీఆర్ ప్రభుత్వం అణిచివేస్తుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. మంద కృష్ణను బేషరతుగా విడుదల చేయకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ధర్మయ్య, కనకరాజు, భాస్కర్, వెంకటేశ్వర్లు, మధుకర్, నర్సయ్య, కుమార్, చందు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరిలో ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాయపర్తిలో...

రాయపర్తి, జనవరి 4 : ఎస్సీ వర్గీకరణ చేయాలని, సీఎం కేసీఆర్ అఖిల పక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమారస్వామి ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందికట్ల విజయ్‌కుమార్ దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దాసరి వెంకన్న, మహేందర్, బాబు, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఎల్లయ్య, కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట, జనవరి04: మంద కృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి బిర్రు మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో నోటికి రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు.

సంగెంలో...

సంగెం, జనవరి 4 : మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఉద్యమాన్ని వర్గీకరణ పొందే వరకు కొనసాగిస్తామన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నకిరెకంటి యాకయ్య, వెంకటేశ్వర్‌రావు, ప్రణయ్, పద్మ, భాస్కర్, రాంబాబు, రమేష్, నవీన్, విజయ్, సుగుణ, కవిత పాల్గొన్నారు.



అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ కాజీపేట్, సుబేదారి, యాదవనగర్, పెద్దమ్మగడ్డ, ఆరెపల్లి, పైడిపల్లి, కరీంబాద్ ఏరియాలలో పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను మరియు హెల్పర్స్ కావలెను. జీతం : 7,000/- నుండి 9,000/-. సంప్రః 9032786704, 8519902449

AJW-445509

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ వరంగల్, హన్మకొండ హంటర్ రోడ్, దేశాయిపేట రోడ్ ఏరియాల నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. మంచి జీతం : 6000 + ESI, EPF. సంప్ర :7330275192

AJW-440141

WANTED

★ హన్మకొండ, వరంగల్ సిటిలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్స్ & సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం : 9000 – 12000, సంప్ర : 7097364231

AJW-440192

మార్కెటింగ్ & సేల్స్

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ నుండి Hyd నేషనల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్ స్త్రీ / పు 25 సం॥ పై బడిన వారు కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర : 9989423087

AJW-440193

అర్జెంటుగా కావలెను

★ మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్ లీడర్స్, లేడి టెలికాలర్స్ (స్త్రీ / పు) అర్జెంట్‌గా కావలెను. జీ॥ 12-16 వరకు రూ॥ భో॥ ఫ్రీ చదువు, అనుభవం అవసరం లేదు. సంప్ర : 8374328303, 8374831775

AJW-427644

WANTED

★ హన్మకొండ, వరంగల్ నగరాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 10th, Inter, Degree M/F BS.c Nursing One Year Exp, Data Entry Job Consultancy. Cont : 7675930201, 9121340401

AJW-445705

కావలెను

★ జనగామలో బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శాలరీ & ఇన్సెంటివ్స్ (టూ వీలర్ తప్పనిసరి) సంప్ర : 9703053999 (మేనేజర్)

AJW-427646

డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను

★ వరంగల్ క్రాంతి ఆక్వా ఇండస్ట్రీస్ నందు వాటర్ ప్లాంట్‌లో డ్రైవర్స్, హెల్పర్స్ కావలెను. తిమ్మాపూర్ క్రాస్, బెస్తం చెరువు ఖమ్మం రోడ్ వరంగల్. Cont: 8520800087, 9949937712

AJW-440143

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్, ఖాజీపేట్ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ స్త్రీలు / పురుషులు అర్జంటుగా కావలెను. జీతం :9000/- + రూమ్ సౌకర్యంతో. సంప్ర : 7995586360

AJW-445519

కావలెను

★ అర్జెంటుగా కావలెను. 10th / Inter / Degree / B.Tech ఫెయిలైన యువతీ / యువకులు. చౌరస్తా, హన్మకొండ. సెల్ : 9701827855

AJW-295

కావలెను

★ మా సంస్థలో ఉద్యోగాలకై కనీస విద్యార్హత Degree/MBA కలిగిన ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం ఉన్న యువతీ, యువకులైన అభ్యర్థులను ఆహ్వానిస్తుంది. రూ॥ 20,000/-ల వరకు జీతం. తేది : 7-01-2018 ఆదివారం ఉదయం 11 గంటలకు RLK కాంప్లెక్స్, హంటర్ రోడ్, వరంగల్ నందు ఇంటర్వ్యూకై హాజరు కాగలరు. సంప్ర॥ 9490335383, 9440405119, 970699900

AJW-440072

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-
గమనిక :
మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

PLOT FOR SALE

★ గ్రేటర్ Wgl మున్సిపాల్ పరిధిలో KUDA అప్రూవల్ లే అవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్ రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర : K.M. Reddy, Cell : 8897731314

AJW-11579

PLOT FOR SALE

★ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్ రోడ్డును ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం, బ్యాంక్ లోన్, Someshwar. Cont : 8106542314

AJW-445517

PLOT FOR SALE

★ ఘట్‌కేసర్ దగ్గర ఇల్లు కట్టుకోని వుండుటకు అనువైన 200, 300, 700 గజాల చెట్లు కలవు. సంప్ర : 7659965316

AJW-440199

HOUSE FOR SALE

★ హన్మకొండ కోత్తూర్ జెండా KUC మేయిన్ రోడ్‌కు 170 చ.గ. 1 BHK కొత్త బిల్డింగ్ అమ్మబడును. సంప్ర : 9440557126, 9110736742

AJW-445706

SKIN & SEX SPECIALIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-439821

లోన్స్

★ Govt & Pvt బ్యాంక్‌లో పర్సనల్, మార్టిగేజ్, బిజినెస్ & హోమ్‌లోన్స్ చేయబడును. సివిల్స్ ప్రాబ్లమ్ ఉన్న చేయబడును. సంప్ర: 7207182367, 7989382686

AJW-445521

GOLD FINANCE

☞ సంప్ర॥ సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442418

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442471

DISTANCE EDUCATION

★ Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9030577221, 9392919190

KAK - 17-18/16

WANTED

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931

AJY_438673

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-440012

CITY @ PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు, ఎలుకల నివారణకు వాసనరాని కెమికల్ వాడబడును. 10 సం॥ల గ్యారంటీ ఇవ్వబడును. రి.నెం. 1816 సంప్ర ॥ CITY @ PEST CONTROL ఫోన్ : 9246364485, 9542487565

AJW-294

CHANGE OF NAME

★ Old Name : Mohammed Ibrahim, New Name : Syed Ibrahim, Guardians Shabana Azmi R/o H.No : 11-23-1097, L.B. Nagar, Rahamathpura, Near Meharunnissa Masjid, Warangal Urban Dist. Telangana State.

AJW-440074

CHANGE OF NAME

★ Old Name : Shabana Azmi W/o Mohammed Ahmed, New Name : Shabana Azmi, W/o Syed Ahmed, R/o H.No : 11-23-1097, L.B. Nagar, Rahamathpura, Near Meharunnissa Masjid, Warangal Urban Dist. Telangana State.

AJW-440073

BUSINESS OFFER

★ రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి
☎ 9100889946 / 9100889947

AJH-15888

సినిమాఛాన్స్

★ మా బ్యానర్‌లో నిర్మిస్తున్న వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సం॥ఔట్ డోర్-7730864238

AJI-15934

ONE SITTING

★ 3 Months 10th / Inter / Degree / PG / MBA / MCA / Diploma / B.Tech / M.Tech / B.P.T & Agriculture only university fee, Nehru College. Cont : 7416495222

AJW-445707

DIRECT FINAL YEAR

★ Exams In Next Month 10th, ఇంటర్, డిగ్రీ, పి.జి, డిప్లొమా, B.Tech, M.Tech, MBA, MCA, M.Phil, Ph.D పూర్తి వివరాలకు సంప్ర : DSR Distancts College, Cell : 9346634381

AJW-11577

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
9985406217
వరంగల్
9985406505
9985406150
జనగామ
9985406775
మహబూబాబాద్
9985408211
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్: తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉభయ జిల్లాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల డీఈవో కె. నారాయణరెడ్డి ఆవిష్కరించారు. గురువారం హన్మకొండలోని రూరల్ డీఈవో కార్యాలయంలో వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్బన్, రూరల్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి. సోమేశ్వర్‌రావు, బాసిరి శ్రీనివాసరావు, ఊట్కూరి అశోక్, భీమళ్ల సారయ్య, రాష్ట్ర కౌన్సిలర్ కడారి భోగేశ్వర్, ఉభయ జిల్లాల ఉపాధ్యక్షులు కుమారస్వామి, స్వామి, రత్నం, కార్యదర్శులు మనోజ్, భిక్షపతి, వెంకటేశ్వర్‌రావు, రాధాకృష్ణారావు, వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ బ్రహ్మాచారి, నాయకులు సతీష్‌ప్రకాశ్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రత్న పురస్కారాలు

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్: సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌కు చెందిన సావిత్రిబాయి పూలే మెమోరియల్ ఆర్గనైజేషన్ వారు ప్రతీ యేటా అందజేసే రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ రత్న పురస్కారాలకు వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల నుంచి నలుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఈ నెల 7న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించే పురస్కారాల అందజేత కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.నాగమణి కృష్ణమూర్తి చేతుల మీదుగా వారికి అందజేయనున్నారు. రాష్ట్రస్థాయి ఉపాధ్యాయరత్న పురస్కారాలకు ఎంపికైన వారిలో ఎస్. విజయ, వసంతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల, వరంగల్ అర్బన్, బి.సుభాషిణి, మచ్చాపూర్ ప్రాథమిక పాఠశాల, గీసుగొండ, వరంగల్ రూరల్, ఎం.మంజులరావు బీఎస్ తండా ప్రాథమిక పాఠశాల, గీసుగొండ, వరంగల్ రూరల్ డి.కృష్ణవేణి, ఎలుకుర్తి ప్రాథమిక పాఠశాల, గీసుగొండ, వరంగల్ రూరల్.

హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం

శాయంపేట, జనవరి 04: పరకాల-హన్మకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి వద్ద భారీ వాహనాలను నియంత్రించేందుకు పోలీసులు రేడియం స్టిక్కర్లు డ్రమ్ములకు అంటించి రోడ్డుపై పెట్టారు. దీంతో గురువారం కాళేశ్వరం నుంచి ఇసుక లోడుతో వెళ్తున్న లారీలు ఎక్కువ సంఖ్యలో ఒకే సారి రావడంతో మాందారిపేట స్టేజి వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బస్సుల్లో, ఇతర వాహనాలపై వెళ్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు రోడ్డుపై పెట్టిన డ్రమ్ములను రోడ్డుపై నుంచి తొలగించడంతో ట్రాఫిక్ తొలిగిపోయింది.

సినిమాలు

● పరకాల

జయ డీలక్స్ : ఎంసీఏ మిడిక్లాస్ అబ్బాయి
కాకతీయ : 2 కంట్రీస్
నటరాజ్ :

● నర్సంపేట

రాంరాజ్ : 2 కంట్రీస్
జయశ్రీ : ఎంసీఏ మిడిక్లాస్ అబ్బాయి
అరవింద : హాలో

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాల నిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జడ్పీకి రూ.5.89 కోట్ల ఈజీఎస్ నిధులు

▸▸ రేపటి సర్వసభ్య సమావేశంలో ఆమోదం

హన్మకొండ టౌన్, జనవరి 4: గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.5.89 కోట్లు జిల్లా పరిషత్‌కు కేటాయించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద 10 శాతం నిధులు జిల్లా పరిషత్ మంజూరు చేయనుంది. మ్యాచింగ్ కలుపుకుని మొత్తం రూ.6.39 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు.

నిధుల కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వం రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పరిషత్ అధికారులు పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలు, ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి కలుపుతూ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ప్రాముఖ్యం ఇవ్వనున్నారు. ఈ నిధులు మార్చిలోగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మార్చి 31 వరకు పూర్తి చేసిన పనులకు మాత్రమే నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. కాగా గత సంవత్సరం మార్చి మొదటి వారంలో జడ్పీకి రూ.7.89 కోట్ల



నిధులు కేటాయించిన ప్రభుత్వం అదే నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలనే నిబంధన విధించింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 30శాతం నిధులు ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మూడు నెలల గడువు ఇవ్వడంతో కేటాయించిన మొత్తం నిధులతో గ్రామాల్లో నూతన రోడ్ల నిర్మాణాలు జరిగే అవకాశం ఉంది. ఈ నిధులకు 6న(శనివారం) జరిగే జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమోదం తీసుకోనున్నారు.

జడ్పీటీసీలకు ఊరట..

నిధుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జడ్పీటీసీలకు ఈజీఎస్ నిధుల కేటాయింపు వార్త కొంత ఊరటనిచ్చినట్లు అయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించి జడ్పీ, మండల సెక్టార్‌లకు మొండిచేయి చూపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతి సమావేశంలో జడ్పీటీసీలు తమకు నిధులు కేటాయించకపోవడం మూలంగా గ్రామాల్లో తిరుగలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ చొరవతో గత సంవత్సరం ఈజీఎస్ నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం ఒక నెల గడువు మాత్రమే ఇవ్వడంతో అభివృద్ధి పనులు చేయలేకపోయారు. ప్రస్తుతం కేటాయించిన రూ.6.39 కోట్ల నిధులతో 50 మండలాల్లో రూ.10లక్షల చొప్పున పనులు చేసే అవకాశం దొరికినట్లు అయింది. నిధుల కేటాయింపు వార్తతో జడ్పీటీసీలు కొంతలో కొంతైనా అత్యవసర పనులు చేపట్టే అవకాశం దొరికింది.

హసన్‌పర్తిలో యువకుడి హత్య

హసన్‌పర్తి, జనవరి 4: రేషన్ బియ్యం అక్రమ రవాణాలో సంపాదించిన ఆర్థిక లావాదేవీల్లో తలెత్తిన గొడవల్లో ఓ యువకుడు తన సమీప బంధువుచే బుధవారం అర్ధరాత్రి హత్యకు గురయ్యాడు. వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి సీఐ పుల్యాల కిషన్, బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

హసన్‌పర్తి మండల కేంద్రంలోని బుడగ జంగాలకు చెందిన చిత్తారి కుమార్ (35) రేషన్ బియ్యం సేకరించి అక్రమ రవాణా చేస్తుండేవాడు. కుమార్‌తో పాటు అతడి చిన్నాన్న కొడుకు వెంకటేశ్వర్లు కూడ బిజినెస్ చేస్తుండేవాడు. కొంతకాలం నుంచి వీరిద్దరూ చేస్తున్న బియ్యం అక్రమ రవాణాను టాస్క్‌ఫోర్స్, సివిల్‌సప్లై అధికారులు వరుసగా పట్టుకున్నారు. అంతేగాక కొద్దిరోజుల క్రితం వెంకటేశ్వర్లుకు ఓ మహిళతో ఉన్న వివాహేతర సంబంధంలో రూ.4లక్షలు ఇచ్చేటట్లు పెద్దమనుషుల సమ

▸▸ ఆర్థిక లావాదేవీలే కారణం

క్షంలో కుమార్ ఒప్పించాడు. బియ్యం దందాలో వచ్చిన డబ్బును వెంకటేశ్వర్లుకు సరిగా చూపించలేదు. అంతేగాక రూ.4 లక్షలు నష్టం కలిగించాడని కుమార్‌పై కక్ష పెంచుకున్నాడు. చిత్తారి వెంకటేశ్వర్లు, అతడి మిత్రులైన పోతరాజు మధుకర్, బందెల అవినాష్ కలిసి కుమార్ హత్యకు కుట్రపన్నారు. ఈ ముగ్గురు కలిసి ఆర్థిక లావాదేవీలు మాట్లాడుకుందాంరా అని కుమార్‌ను పిలిపించారు. ఈ నలుగురు కలిసి బుధవారం రాత్రి వినాయక వైన్స్‌లో మద్యం తాగారు. మరికొంత మద్యం తీసుకుని నారాయణ సినిమా థియేటర్ పక్కన గల దారిలో రాత్రి ఒంటి గంట వరకు మద్యం తాగారు. కుమార్ వల్లనే రూ.4 లక్షలు నష్టం వాటిల్లిందని, దానికితోడు బియ్యం దందాలో లెక్కలు చూపలేదని వెంకటేశ్వర్లు కుమార్‌పై దాడికి ప్రయత్నించాడు. ఇంతలోనే వెంకటేశ్వర్లు మిత్రులైన మధుకర్, అవినాష్ కుమార్ కంట్లో కారం చల్లి దాడికి దిగారు. ముఖంపై దాడి చేయగా కిందపడిపోవడంతో ముగ్గురు కలిసి కుమార్ మెడపై కాళ్లతో నొక్కి పట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తర్వాత కుమార్ మిత్రుడైన మోతె చందు ఇంటికి తెల్లవారుజామున 4 గంటలకు వెంకటేశ్వర్లు వెళ్ళి, అతన్ని లేపి బయటకు పిలిచి అతడి ముఖంపై దాడిచేశాడు. "కుమార్‌ను చంపినం చూస్తువురా.." అంటూ చందుని సంఘటనా స్థలం వద్దకు తీసుకవచ్చారు. తర్వాత ఆ ముగ్గురు పరారయ్యారు. చందు ద్వారా విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలం వద్దకు వచ్చి రోదించారు. గాయాలైన చందును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

వెంటనే సీఐ కిషన్, ఎల్కతుర్తి ఎస్సై సూరి సంఘటనా స్థలానికి వచ్చారు. పోలీసులు



కుమార్ మృతదేహం

కాజీపేట ఏసీపీకి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఏసీపీ, క్లూస్ టీం వచ్చారు. జాగీలాలు పసిగట్టి వెంకటేశ్వర్లు, మధుకర్, అవినాష్ ఇళ్ళలోకి వెళ్ళాయి. మృతదేహం వద్ద శాంపిల్స్‌ను సేకరించారు. కాగా మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు. దర్యాప్తు చేసి హంతకులను పట్టుకుంటామని ఏసీపీ సత్యనారాయణ వెల్లడించారు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలి

▸▸ పార్లమెంట్‌లో గళం విప్పిన ఎంపీ సీతారాంనాయక్



ములుగు, జనవరి 4 : మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ పండగ హోదా కల్పించాలంటూ తెలంగాణ ఎంపీలు, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఉపరాష్ట్రపతితోపాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలు, మంత్రులకు విన్నవించిన నేపథ్యంలో మొట్టమొదటిసారిగా దేశ అత్యున్నత వేదిక పార్లమెంట్‌లో మేడారం అంశం ప్రస్తావనకు వచ్చింది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అజ్మీరా సీతారాంనాయక్ గురువారం పార్లమెంట్ సమావేశాల్లో జాతర గురించి మాట్లాడారు. 800ఏళ్ల చరిత్ర, అరుదైన గిరిజన సంప్రదాయాలు, సబ్బండవర్గాలకు ఆరాధ్యదైవాలుగా మారిన సమ్మక్క, సారలమ్మలు, కుంభమేళాను మరిపించే మహా సందర్భాన్ని పూసగుచ్చినట్లు వినిపించారు. జాతరను జాతీయపండగగా గుర్తిస్తే దేశంలోని 10కోట్ల గిరిజనులకు గుర్తింపునిచ్చినట్టేనని, వారి మనోధైర్యం మరింత పెరుగుతుందన్నారు. ఉత్తర భారతదేశంలోని వనజ్ ఉత్సవం లాగానే మేడారానికి కేంద్రం జాతీయ పండగ హోదా కల్పించాలని కోరారు.

తన చిన్నతనంనుంచి ప్రతీ జాతరకు తల్లిదండ్రులతో కలిసి వెళ్లానని, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌గా జాతరకు వచ్చే భక్తులకు సేవచేసే అరుదైన అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకున్నానని వెల్లడించారు. జాతర నాలుగురోజులు నేలపై పడుకొని భక్తుల కల్పించే సౌకర్యాలను పర్యవేక్షించిన సందర్భాన్ని మర్చిపోలేనన్నారు. ఇప్పుడు జాతరకు జాతీయపండగ గుర్తింపుకోసం ప్రజాప్రతినిధిగా దేశ అత్యున్నత వేదిక పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సమ్మక్క, సారలమ్మలు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతోనే ఇది సాధ్యమైందని వెల్లడించారు. కేంద్రప్రభుత్వం విశాల దృక్పథాన్ని ఆలోచించి మేడారాన్ని గుర్తించాలని కోరారు.

సంచార రథం ఎక్కించారు.. మొక్కలు నాటించారు

బహిరంగ మల విసర్జనకు వెళ్తున్న వారిని అడ్డుకున్నారు..

పారిశుధ్యం పాటిస్తామని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు

వంగపల్లి గ్రామంలో అధికారుల వినూత్న ప్రచారం

కమలాపూర్, జనవరి 4:వందశాతం ఓడీఎఫ్ నిర్మాణం చేసుకున్న మరుగుదొడ్లను వాడుకోకుండా బహిరంగ మలవిసర్జన చేస్తున్న వారిని తెల్లవారుజామున అధికారులు అడ్డుకున్నారు. అంతేకాదు వాహనంలో ఎక్కించుకొని గ్రామంలో నలుమూలల తిప్పి వారి ఇంటి వద్ద దింపి ఓ మొక్కను నాటించారు.

వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం ఇటీవల ఓడీఎఫ్‌గా ప్రకటించబడింది. అయినప్పటికీ గ్రామాల్లో కొంతమంది ఇంకా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. గ్రామాలలో నిర్మాణం చేసుకున్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలని జిల్లా అధికారులు ఓడీఎఫ్ ప్లస్ అనే వినూత్న కార్యక్రమం చేపట్టారు. దీంతో గురువారం తెల్లవారుజామున డీఆర్‌డీవో పీడీ రాము ఆధ్వర్యంలో అధికారులు మండలంలోని వంగపల్లి గ్రామానికి విచ్చేశారు. గ్రామ చివరలో బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్న ఐదుగురిని బహిరంగ మలవిసర్జన నిర్మూలన సంచార రథం ఎక్కించారు. గ్రామంలో డప్పుచప్పుళ్లతో వారిని గౌరవంగా నలుమూలల తిప్పారు. అనంతరం వారిని తమ ఇంటికి తీసుకెళ్లి వారితో తమ ఇళ్ల వద్ద బహిరంగ మల విసర్జన



మలవిసర్జనకు వెళ్తున్న వారిని అడ్డుకున్న అధికారులు



మొక్క నాటిస్తున్న అధికారులు

నిర్మూలనకు గుర్తుగా మొక్కలను నాటించారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ రాము గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యం పాటించాలని గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. బహిరంగ మలవిసర్జన చేసేవారికి ఇకపై రూ.వెయ్యి జరిమానా విధిస్తామన్నారు. మండల ప్రత్యేకాధికారి ఉప్పల సంతోష్, సంపత్, రమేష్, నారాయణ, సర్పంచ్ సారయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కేయూ దూరవిద్య డిగ్రీ నోటిఫికేషన్ విడుదల

కేయూ క్యాంపస్, జనవరి 4: కాకతీయ యూనివర్సిటీలోని దూరవిద్య కేంద్రం నిర్వహిస్తున్న డిగ్రీ, బీఏ, బీకాం జనరల్, కంప్యూటర్ కోర్సుల ప్రవేశానికి గాను నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ చింతకాయల దినేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుంచి 22 వరకు దరఖాస్తు ఫారాలు దూర విద్య కేంద్రంలో స్టడీ సెంటర్లలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నెల 28న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సుకు రాజ్‌కుమార్



దుగ్గొండి,జనవరి 4: వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలో డీఆర్‌డీఏ సెర్ప్‌లో ఏపీఎంగా పనిచేస్తున్న గుజ్జుల రాజ్‌కుమార్‌కు ఈ నెల 15 నుంచి 18 వరకు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాంగ్‌లో జరిగే విశ్వమానవ పారిశ్రామిక(గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) సదస్సుకు ఆహ్వానం వచ్చినట్లు రాజ్‌కుమార్ గురువారం తెలిపారు. ఈసదస్సులో 155 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతైన రాజ్‌కుమార్ గతంలో మలేషియా, ఇండోనేషియా, బంగ్లాదేశ్ దేశాలలో జరిగిన సదస్సుల్లో పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి.. టీఆర్‌ఎస్వీ నాయకుడి హల్‌చల్



నిరసన తెలుపుతున్న శివకుమార్

నెక్కొండ, జనవరి 4:టీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారంటూ... మనస్తాపానికి గురై ఓ టీఆర్‌ఎస్వీ నాయకుడు గురువారం సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండలో టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు బండి శివకుమార్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న కారణంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుంటుక సోమయ్య అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈక్రమంలో ఉద్యమ ద్రోహులకు పార్టీలో విలువనిస్తూ, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి టీఆర్‌ఎస్వీ నాయకుడిగా కొనసాగుతున్న తనను విస్మరించారని శివకుమార్ మనస్తాపం చెందాడు. దీంతో అతడు స్థానిక సెల్ టవర్ ఎక్కి నిరసనకు దిగాడు. ఎస్సై నవీన్‌కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థి సంఘాలు సంఘటన స్థలానికి చేరుకొని టవర్ దిగాలని కోరారు. తన సస్పెండ్‌పై ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ విషయమై మండలంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీలతో మాట్లాడిస్తానంటూ.. జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌నబీ శివకుమార్‌కు హామీ ఇవ్వడంతో టవర్ దిగాడు.

శాంతిభద్రతలకు నిలయంగా రాష్ట్రం

- ప్రజామిత్రత్వ పోలీసు వ్యవస్థ రావాలి
- ప్రజలు, ప్రభుత్వశాఖల భాగస్వామ్యంతో అభివృద్ధి
- లక్ష్యసాధనలో కమిషనరేట్ పోలీసుల ముందంజ
- డీజీపీ ముదిరెడ్డి మహేందర్‌రెడ్డి

వరంగల్ అర్బన్ క్రైం: జనవరి 4: శాంతిభద్రతలకు నిలయంగా తెలంగాణ నిలవాలని, ప్రజామిత్రత్వ పోలీసు వ్యవస్థను అమలులోకి తీసుకువచ్చే లక్ష్యంతో పోలీసు సిబ్బంది పని చేయాలని డీజీపీ ముదిరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. వరంగల్ పోలీసు కమిషరేట్‌లో అభివృద్ధి పనులను గురువారం పరిశీలించారు. పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌రూం ఆవిష్కరణ, డీపీవో, మోడల్ పోలీసు స్టేషన్‌లను పరిశీలించారు. తర్వాత కాజీపేటలోని ఎన్‌ఐటీ సమావేశమందిరంలో కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న సీపీ నుంచి పోలీసు ఠాణాల ఎస్‌హెచ్‌వోలతోసమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రానికి రెండో రాజధాని వరంగల్ జిల్లా అని, రాష్ట్ర అభివృద్ధిలో వరంగల్ కమిషనరేట్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో ఒకే రకమైన పోలీసు విధానాలు అమలులోకి తెచ్చేందుకు యూనిఫాం సర్వీస్‌లో కృషి చేస్తున్నామన్నారు.



విలేకరుల సమావేశం మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

ఉమ్మడి వరంగల్‌లో అభివృద్ధి..

రాష్ట్రం శాంతిభద్రతలకు నిలయంగా ఉండాలన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు ఉమ్మడి వరంగల్ జిల్లా పెట్టుబడులకు నిలయంగా మారిపోవాలని, దీంతో ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్‌మెంట్‌ల ద్వారా తెలంగాణ ఆర్థికంగా బలపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యసాధనలో భాగంగా జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు మెచ్చే విధంగా, నచ్చే విధంగా పోలీసు వ్యవస్థను నడపాలని అధికారులకు దిశ, దశ నిర్దేశించడం జరిగిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 3 వేల మంది అధికారులు, పోలీసు సిబ్బంది ఒకటే లక్ష్యంతో, ఒకటే కర్తవ్యంతో పని చేయాలని, అన్ని ఠాణాలలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు.

ప్రజలే యూనిఫాం లేని పోలీసులు..

ప్రజలే యూనిఫాం లేని పోలీసులు అనే నానుడిని నిజం చేయాలని డీజీపీ సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు పోలీసులు ఇంకా ఏ విధమైన సేవలందించాలి ? సమస్యల సాధన కోసం పోలీసులు వ్యవహరించే తీరును ఈ పర్యటనలో అడిగి తెలుసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, పోలీసు అధికారుల తీరును తెలుసుకునేందుకు త్వరలో డీసీపీ కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తూ అధికారులకు రేటింగ్ ఇస్తామన్నారు.

సమావేశంలో నార్త్‌జోన్ ఐజీ నాగిరెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ జి. సుధీర్ బాబు, డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఒకే పోలీసింగ్

- డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి
- మానుకోటలో ఎస్పీ కార్యాలయ నిర్మాణ స్థల సందర్శన

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి జనవరి4 : రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన పోలీసింగ్ లక్ష్యంగా ముందుకుసాగుతున్నట్లు రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్(డీజీపీ) ఎం.మహేందర్ రెడ్డి అన్నారు. నూతన సాంకేతిక సహాయంతో ప్రజలు మెచ్చే విధంగా పనిలో మార్పులు తీసుకురానున్నట్లు చెప్పారు. మహబూబాబాద్ పట్టణంలోని శివార్లలో 31 ఎకరాల్లో రూ.10.50కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయ స్థలాన్ని గురువారం డీజీపీ సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన భవన సముదాయ నిర్మాణ నమూనాను పరిశీలించి పలు సూచనలు చేశారు.

అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హోంగార్డు నుంచి అన్ని స్థాయిల అధికారులు కార్యదీక్ష, అంకితభావంతో పని చేయడానికి వారిని చైతన్యపరుస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని జిల్లా కేంద్రాలు, పోలీస్ కమిషనరేట్ల సందర్శనలో భాగంగా మహబూబాబాద్‌కు వచ్చినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రజల సేవకులుగా 24/7, 365 రోజులు పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు. ధనిక,పేద, స్త్రీ, పురుష తారతమ్యం, వయోబేధం లేకుండా "యూనిఫాం" సేవలందించడానికి పోలీసులకు దిశానిర్ధేశం చేస్తున్నామని డీజీపీ మహేందర్ రెడ్డి చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల్లో కూడా పోలీస్‌శాఖ ముందంజలో ఉందన్నారు.

ఆదర్శం మానుకోట జిల్లా పోలీస్...

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలను పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేస్తూ విధి నిర్వహణలో ముందంజలో ఉన్న మానుకోట జిల్లా పోలీసులు ఆదర్శనీయమని డీజీపీ మహేందర్ రెడ్డి కితాబునిచ్చారు. కింది స్థాయి సిబ్బంది, అధికారులను సమన్వయం చేస్తు సంవత్సర కాలంలో జిల్లాలో 99.9శాతం చట్టాన్ని అమలు చేస్తు ప్రజలకు రక్షణగా నిలిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా నేరస్తులకు కఠిన శిక్షలుపడేలా పాటుపడుతున్న ఎస్పీ కోటిరెడ్డిని అభినందించారు. మున్ముందు కూడ ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు. సమావేశంలో ఐజీ వై.నాగిరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, అడిషినల్ ఎస్పీ రావుల గిరీధర్, మానుకోట, తొర్రూరు డీఎస్పీలు నరేష్ కుమార్, రాజరత్నం పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో పోలీస్‌సూపరిండెంట్ కార్యాలయం నిర్మాణ స్థలం వద్ద మ్యాప్, భవన నిర్మాణ నమూనా పరిశీలిస్తున్న డీజీపీ



సింగరాజుపల్లి వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులు

24గంటల విద్యుత్ సరఫరా వద్దే వద్దు..

- సింగరాజుపల్లి వద్ద రైతుల రాస్తారోకో

దేవరుప్పుల, జనవరి 4(జనగామ జిల్లా): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 24గంటల విద్యుత్ సరఫరా వద్దని గురువారం రైతులు రోడ్డెక్కారు. జనగామ-సూర్యాపేట రహదారిలోని సింగరాజుపల్లి బస్ స్టేజి వద్ద నీర్మాల, రాంరాజుపల్లి, సింగరాజుపల్లి గ్రామాల రైతులు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా టీ-మాస్ జిల్లా నాయకుడు ఏదునూరి వెంకట్రాజం మాట్లాడుతూ 24గంటల నిరంతర విద్యుత్ అందించడం వల్ల బోర్లు వట్టిపోతున్నాయన్నారు. రైతులకు 12గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తే సరిపోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే దిగి రావాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో సింగారపు రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి చొప్పరి సోమయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి పయ్యాంల భిక్షపతి, రైతులు లేగ రామ్మోహన్‌రెడ్డి, కాడబోయిన గణేష్, ఎడ్ల రవి, చిటుకుల రంగారెడ్డి, వడ్లకొండ సత్త్య, సైదులురెడ్డి, చంద్రారెడ్డి, సోమిరెడ్డి, రాజు, మహేందర్, లాలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జనగామలో దొంగనోట్ల ముఠా అరెస్టు

- రూ.1.12 లక్షల నకిలీ నోట్లు, రెండు కార్లు, ప్రింటర్ స్వాధీనం
- నిందితుల్లో ఇద్దరితో పాటు ఓ మహిళ

జనగామ టౌన్, జనవరి 4: నకిలీ నోట్ల తయారీ, పంపిణీకి పాల్పడుతున్న అంతర్ జిల్లా ముఠా సభ్యులను అరెస్టు చేసి నకిలీ నోట్లు తయారీ సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ ఎం.మల్లారెడ్డి తెలిపారు. జనగామ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏసీపీ వి.బాపురెడ్డి, సీఐ ముసికె శ్రీనివాస్, ఎస్‌ఐలు సంతోషం రవీందర్, పరమేశ్వర్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఠా సభ్యుల అరెస్ట్ వివరాలు అందించారు. ఓ మహిళతో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేయడం జరిగిందన్నారు. డీసీపీ కథనం ప్రకారం..

గతేడాది డిసెంబర్ 29న పట్టణంలోని గిర్నిగడ్డ చౌరస్తా వద్ద శ్రీభవాని బ్యాంగిల్ స్టోర్‌లోకి కారులో వచ్చిన ఓ మహిళ రూ.2వేల నోటు ఇచ్చి రూ.270 విలువగల వస్తువులు కొనుగోలు చేయగా మిగతా 1730 రూపాయలు తీసుకొని వెళ్లిపోయింది. కొద్దిసేపటికి నోటుపై అనుమానం వచ్చిన షాపు యజమాని నకిలీ నోటుగా గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, సమీపంలోని సీసీ కెమెరా ద్వారా బ్యాంగిల్ స్టోర్‌కు వచ్చిన కారు నెం.ఏపీ360405గా గుర్తించి వివరాలు సేకరించారు. కారు హన్మకొండ ప్రాంతంగా గుర్తించి కారు మరమ్మతులు చేసిన గ్యారేజీ ద్వారా నిందితుడి ఫోన్ నెంబర్ తీసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. తీవ్ర గాలింపు అనంతరం హన్మకొండ వినాయకనగర్‌లో ఓ మహిళతో పాటు ఇద్దరిని పట్టుకొని విచారించగా దొంగనోట్ల తయారీ, చలామణి బాగోతం బయటపడింది.

ముఠాకు చెందిన బెజవాడ రాజీవ్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ కాగా జీవనోపాధికి కోసం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈక్రమంలో చాందిని అనే మహిళ భర్త వదిలేయగా ఇద్దరు కుమారులు షఫీ, రఫీలతో కలిసి ఉంటోంది. ఆమెతో పరిచయం పెంచుకున్న రాజీవ్ సహజీవనం సాగిస్తూ హన్మకొండ వినాయకనగర్‌కు మకాం మార్చాడు. రాజీవ్ చాందినితో పాటు ఆమె కుమారుడు షఫీ దొంగ నోట్ల చలామణి, ముద్రణ పథకం ఆలోచించి హెచ్‌పీ కలర్ ప్రింటర్ కొనుగోలు చేసి 2వేల దొంగ నోట్ల ప్రింట్ ప్రారంభించారు. రెండువేల నోట్లను చాకచక్యంగా ముద్రించి కారులో వెళ్లి జనగామ, హుజురాబాద్, నర్సంపేట, హుస్నాబాద్, జమ్మికుంట, సిద్దిపేట, పరకాలలో చలామణి చేశారు. ఏడు లక్షలకు పైగా నకిలీ నోట్లు ముద్రించి చలామణి చేశారు. బ్యాంక్‌లో రూ.1.30 లక్షలు డిపాజిట్ చేశారు. ఇతర డబ్బులను విలాసాలకు ఖర్చు చేశారు.



నిందితుల అరెస్టు చూపుతున్న డీసీపీ మల్లారెడ్డి

వినాయకనగర్‌లోని నివాసం వద్ద వారిని అరెస్ట్ చేసి, రెండు కార్లు, రూ.1.12 లక్షల నగదు అన్నీ రెండు వేల నకిలీ నోట్లు, రెండు రెండువేల అసలు నోట్లు, 10వేల నగదు, హెచ్‌పీ ప్రింటర్, నోట్లను ముద్రించి కాగితాలు, ఇతర డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను డీసీపీ మల్లారెడ్డి అభినందించారు.

అందని 'కల్యాణలక్ష్మి' సాయం..



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి (ఫైల్)

పరకాల,జనవరి 4: దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడ్డట్లుగా కల్యాణలక్ష్మీ పథకం మారింది. బంగారు రాష్ట్రం గా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్తకొత్త పథకాలు ప్రవేశపెడుతూ ముందుకు సాగుతుంటే సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోతున్నాయి. ఒకరికి చెబితే మరొకరికంటూ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. దీంతో నెలల తరబడి లబ్ధి అందక దరఖాస్తుదారులు నిరీక్షిస్తున్నారు. పథకానికి సంబంధించిన వివరాలు పంపించడంలో అధికారుల జాప్యంతో లబ్ధిదారులకు నెలల తరబడిగా కల్యాణలక్ష్మీ పథకం చెక్కులు అందడం లేదు. 2014 లో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి రూ. 51వేలు అందించేది. కానీ ఆ డబ్బులు సరిపోవడం లేదని ప్రభుత్వం ఇటీవల రూ. 75,116 ఆర్థిక సహాయంగా అందజేసే కార్యాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

పెళ్లి ఖర్చులకు అందాలంటున్న ప్రభుత్వం

ప్రభుత్వం అందించే కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకానికి సంబంధించిన ఆర్థిక సహాయం ఆడబిడ్డల పెళ్లి ఖర్చుకు అందివ్వాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పెళ్లి అయిన ఆరు నెలలకు కూడా డబ్బులు అందడం లేదు. పెళ్లి ఖర్చులైన భోజనాలు, డప్పు వాయిద్యాలు, పురోహితులు, నూతన వస్త్రాలు వంటివి కొనుగోలు చేయుటకు ఉపయోగపడతాయని అనుకుంటే సమయానికి రాక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. చేసేదేమి లేక అప్పులు తెచ్చుకొని పెళ్లిళ్లు చేస్తున్నారు.

షాదీముబారక్ దరఖాస్తులు 131

జిల్లాలోని 15 మండలాలకు సంబంధించి 131 దరఖాస్తులు వచ్చాయి. రూరల్ రెవెన్యూకు సంబంధించి 53 దరఖాస్తులు రాగా ఇందులో 33మందికి చెక్కులు పంపిణీ చేశారు. నర్సంపేట డివిజన్‌లో 79దరఖాస్తులు రాగా 45 మందికి చెక్కులు పంపిణీ చేశారు. 53 దరఖాస్తులు జిల్లాకు సంబంధించి కదలలేనివిగా ఉన్నాయి.

1,764 మందికి అందించాల్సి ఉంది...

జిల్లాకు సంబంధించి 3,868 దరఖాస్తులు రాగా 1,764మందికి నేటికీ చెక్కులు పంపిణీ చేయలేదు. ఇందులో జనవరి 2017లో పెళ్లిల్లు జరిగినవారు కూడా ఉన్నారు. పెళ్లికి వారం రోజుల ముందు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధికోసం దరఖాస్తు చేసుకుంటే పెళ్లి సమయానికి ప్రభుత్వ పారితోషికం అందిస్తామని ప్రజాప్రతినిధులు ప్రసంగాల్లో పేర్కొంటున్నారే తప్ప ఆచరణలో పెట్టడంలేదు.

నివేదికలో జాప్యం..

అంతర్జాలంలో దరఖాస్తులు చేశాక సంబంధించిన రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసీల్దార్‌కు అందించాలి. సంబంధించిన దరఖాస్తును ధ్రువీకరిస్తూ జాబితాలను ఎమ్మెల్యేకు పంపిస్తారు. వారు ఆమోదం తెలిపి ఆర్డీవో కార్యాలయం ద్వారా నిధులు ఎస్డీవో కార్యాలయానికి విడుదల చేస్తారు. అక్కడి నుంచి బ్యాంకులకు డబ్బులు వెళ్లి చెక్కులు తయారుచేసి తహసీల్దార్ కార్యాలయానికి పంపిస్తారు. ఇదంతా తతంగం జరిగేందుకు అధికారుల నిర్లక్ష్యం తలెత్తుతుంది.

జిల్లాకు 3,868 దరఖాస్తులు

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్‌కు సంబంధించిన 3,868 దరఖాస్తులను జనవరి 2017 నుంచి స్వీకరించారు. జిల్లా రెవెన్యూకు సంబంధించి 2218 దరఖాస్తులు రాగా ఇందులో 60 దరఖాస్తులను వివిధ కారణాలచే తొలగించారు. ఇప్పటివరకు 1,201 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయగా ఎమ్మెల్యే, తహసీల్దార్ ఆధ్వర్యంలో 483 దరఖాస్తులు పరిశీలనకు ఉన్నాయి. ఇందులో 658 దరఖాస్తులు కదలిక లేనివి ఉన్నాయి. నర్సంపేట రెవెన్యూకు సంబంధించి 1,571 దరఖాస్తులు రాగా 903 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. 668 కదలలేనివిఉన్నాయి.

తహసీల్దార్ కార్యాలయాల్లోనే జాప్యం..

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ సంబంధించిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఎక్కువగా జాప్యం జరుగుతోంది. వెయ్యికి పైగా దరఖాస్తులు ఇక్కడే ఉన్నాయి. సెప్టెంబర్‌లో రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో చేపట్టి భూసర్వే ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో వీఆర్‌వోలతోపాటు సంబంధించిన రెవెన్యూ అధికారులు, కింది సిబ్బంది కొన్ని రోజులుగా కార్యాలయం వైపే రాకుండా పోవడంతో కల్యాణలక్ష్మికి సంబంధించిన దరఖాస్తులు పేరుకుపోయాయి. ఎమ్మెల్యేల ఆమోదముద్ర వేసిన మరికొన్ని దరఖాస్తులు ఆర్డీవో కార్యాలయాల్లో ఉండిపోయాయి. వీటికి బిల్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో చేపట్టిన పథకం అధికారుల పుణ్యమాఅంటూ క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.

'నాణ్యమైన విద్యను అందించాలి'

వరంగల్ రూరల్ కలెక్టరేట్, జనవరి 4: ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యనందించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హన్మకొండలోని ఆయన నివాసంలో స్టేట్ టీచర్స్ యూనియన్ (టీఎస్ ఎస్టీయూ) నూతన సంవత్సర దైనందిని (డైరీ)ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (టీఎస్ ఎస్టీయూ) 70 ఏళ్లుగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న సంఘంగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి బోయిన రమేష్, రాష్ట్ర అసోసియేషన్ రూపురెడ్డి సుధాకర్‌రెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు సదయ్య, రాష్ట్ర నాయకులు కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, శ్రావణ్, రాంబాబు, శ్రీనివాస్‌శర్మ, నర్సింహచారి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

'మార్కెట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి'

ఆత్మకూరు, జనవరి4 : ఆత్మకూరు మార్కెట్ యార్డ్‌లో జిల్లా కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు వెంటనే నిధులను కేటాయించాలని మంత్రి హరీష్‌రావును చైర్మన్ బండి రజినీకుమార్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి హరీష్‌రావు నివాసంలో మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛమందించి మార్కెట్ యార్డ్ సమస్యలను, కావల్సిన నిధులను వెంటనే కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మార్కెట్ అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

చైర్మన్‌పై అసంతృప్తి?



పరకాల నగరపంచాయతీ

పరకాల, జనవరి 04: పరకాల నగరపంచాయతీ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు స్థానిక కౌన్సిలర్లు సిద్ధపడుతున్నట్లు ప్రచారాలు జరుగుతున్నాయి. నగరపంచాయతీ పరిపాలనలో తన ఇష్టానుసారంగా, కొందరు కౌన్సిలర్లకు కోవర్టుగా వ్యవహరిస్తూ వారికి ప్రాధాన్యమివ్వడమే కాకుండా అభివృద్ధి పనులు కేటాయించడంలో జాప్యం చేయడంతో పాటు నచ్చిన కౌన్సిలర్లకే సంబంధించిన నిధులను కేటాయించడంపై ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో ప్రతిసారీ మర్షనలు, వాగ్వాదాలు జరిగాయి. ఈ విషయంపై వేసారిన కౌన్సిలర్లు తనను పూర్తిస్థాయిలో చైర్మన్ పదవి నుంచి తొలగించాలని ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఆ వర్గానికి చెందిన కౌన్సిలర్లు ఉన్నప్పటికీ వేరేపార్టీకి చెందిన మరో కౌన్సిలర్‌ను అధికారపార్టీలో చేర్పించుకొని పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ మారినప్పటి నుంచి ఎప్పుడెప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్మన్ పదవి దక్కించుకోవాలని అధికారపార్టీకి చెందిన కౌన్సిలర్లతో పాటు ఇటీవల టీఆర్ఎస్‌లోకి చేరిన కౌన్సిలర్లు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

ముహూర్తం ఖరారు..

జూలై 4, 2018 నాటికి కార్యవర్గం ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతుంది. ఈ గడువుకు 90రోజులకు ముందే అవిశ్వాసాన్ని పెట్టాలని నిర్ణయించుకున్నట్లు వినబడుతోంది. అందులో భాగంగా మార్చి3న ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిసింది.

తనదైన స్టైల్‌లో చైర్మన్..

ప్రస్తుతం కొనసాగుతున్న నగరపంచాయతీ చైర్మన్ తన స్టైల్‌లో ముందుకు సాగుతున్నట్లు, ముందస్తుగానే మెజారిటీ కౌన్సిలర్లను తనవైపు తిప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎందరు అవిశ్వాసం పెట్టినా ఓటింగ్ అనేది తనకే ఉంటుందని, ఎలాంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు వినబడుతోంది. ప్రజాప్రతినిధులతో పాటు ప్రతిపక్షాల కౌన్సిలర్ల పూర్తి సపోర్టుతో తన పదవీకాలం పూర్తి చేస్తానని ధీమా వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఏదిఏమైనా నగర పంచాయతీ చైర్మన్ అవిశ్వాస తీర్మానంపై పరకాలలో చర్చనీయాంశంగా మారింది.

'పర్యావరణాన్ని రక్షించాలి'

పరకాల, జనవరి 04: ప్లాస్టిక్ నిరోధించాలి- పర్యావరణాన్ని రక్షించాలనే నినాదంతో మెప్మా సిబ్బంది, నగరపంచాయతీ అధికారులు పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గంలోని వివిధ షాపులలో ప్లాస్టిక్ కవర్లను తగులబెట్టారు. కిరాణం, కూరగాయల విక్రయాలు, సూపర్ మార్కెట్, జనరల్ స్టోర్స్ వంటి షాపులలో ప్లాస్టిక్ కవర్లను తీసుకవెళ్లి స్థానిక నగరపంచాయతీ కార్యాలయం ఎదుట తగులబెట్టారు. పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ కవర్లను నిరోధించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది రమ, ఉమ, జయప్రద, రుక్మిణీ, అరుణ, పరంజ్యోతి, సుజాత, తిరుమల, మమత ధనలక్ష్మీ, వరలక్ష్మీ, శీల, పద్మ, నగరపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



ప్లాస్టిక్ కవర్లను తగులబెడుతున్న మెప్మా సిబ్బంది

సంక్షిప్త వార్తలు

నేడు చెన్నారావుపేటకు ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి రాక

చెన్నారావుపేట జనవరి4: నేడు మండల కేంద్రానికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి రానున్నట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను సమీక్షించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, అధికారులు, ఆశా కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.



ఢిల్లీలో రైల్వే మంత్రికి వినతి పత్రాన్ని అందిస్తున్న ఎంపీ సీతారాంనాయక్

రైల్వే మంత్రికి ఎంపీ విజ్ఞప్తి

నెక్కొండ:జనవరి4: నెక్కొండ రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటీ, కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇప్పించాలంటూ కేంద్ర రైల్వే శాఖామంత్రి పీయూష్‌గోయల్‌ను కోరామని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు సీతారాంనాయక్ గురువారం తెలిపారు. తన పార్లమెంట్ పరిధిలోని నెక్కొండలో రైళ్లకు హాల్టింగ్ లేని కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ చెప్పారు. పలుమార్లు దశల వారిగా రైల్ హాల్టింగ్ కోసం ఆయా ప్రాంతాల ప్రజల ఆందోళనకు దిగిన విషయాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రికి వినతిపత్రాన్ని అందించామన్నారు. రైల్ హాల్టింగ్ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. ఆయన వెంట వరంగల్, ఖమ్మం ఎంపీలు పసునూరి దయాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. అయితే ఈ రెండు రైళ్లతో పాటు శాతవాహన, మణుగురు ఎక్స్‌ప్రెస్‌లకు కూడా హాల్టింగ్ ఇప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

డీటీడీవో విచారణ

ఖానాపురం,జనవరి4: మండలంలోని మనుబోతులగడ్డలో గురువారం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నిర్మల విచారణ చేపట్టారు. మనుబోతులగడ్డలో ఎస్టీ రుణాలకు సంబంధించి అబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలతో నిర్మల గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు. గతనెల 11న జరిగిన గ్రామ సభలో ఎస్టీ రుణాలకోసం ఎంపికచేసిన లబ్ధిదారుల్లో అనర్హులు ఉండడంతో వారిలో కొందరి పేర్లను జాబితా నుంచి తొలగించి అర్హులైన పేదలను రుణాల కోసం ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరి, ఈవోపీఆర్డీ రోజారాణి, కార్యదర్శి సుప్రజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

'పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి'

చెన్నారావుపేట, జనవరి 4: అంగన్‌వాడీ కేంద్రంలో బాలికలకు ఆరోగ్య లక్ష్మీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని మగ్దుంపురంలోని మోడల్ అంగన్‌వాడీ సెంటర్‌ను, సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమాధికారి మహేందర్ రెడ్డి, సీడీపీవో పద్మ, సర్పంచ్ పాల్గొన్నారు.





పంచాయతీల్లో 'ముందస్తు' ముచ్చట్లు

గత స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ వివరాలను నివేదించని ప్రజాప్రతినిధులు, అభ్యర్థులపై ఎన్నికల సంఘం (ఈసీ) మూడేళ్లపాటు అనర్హత వేటు విధించింది. ఫలితంగా ఆయా స్థానాల్లో ప్రస్తుతమున్న ప్రజాప్రతినిధులు ఈ ఏడాది ఆగస్టులో జరుగనున్న పంచాయతీ ఎన్నికల్లో తిరిగి పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు. ఈనేపథ్యంలో సదరు 'స్థానిక' పీఠాలపై కొలువుతీరేందుకు కొత్తవారు సన్నాహాలు చేసుకుంటున్న నేపథ్యంలో పరిశీలనాత్మక కథనమిది.

- ఎన్నికల వ్యయం చూపని ప్రజాప్రతినిధులపై వేటుతో రాజుకున్న వేడి
- అనర్హతకు గురైన అభ్యర్థుల స్థానాలపై ఆశావహుల కన్ను
- మద్దతు తెలపాలంటూ సానుకూల వర్గాలతో మంతనాలు
- మేలోనే పంచాయతీ ఎన్నికలంటూ ఊహాగానాలు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి.. ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా ఎన్నికల వ్యయంపై నివేదించని 8వేల మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఈసీ అనర్హత వేటు విధించిన అంశం ఇటీవల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అనర్హత వేటుకు గురైన వారు ఈ ఏడాది ఆగస్టులో జరగనున్న పంచాయతీ ఎన్నికలు, 2019లో జరిగే మునిసిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు.

కమలాపూర్, ఎల్కతుర్తి మండలాల వారే అధికం..

2013 స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు పోటీచేసిన అభ్యర్థులంతా ఎన్నికల ఖర్చుల వివరాలను హన్మకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో అందించాలి.. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో దాదాపు 571 మంది ఈ వివరాలను సకాలంలో అందజేయలేదు. వీరందరిపైనా అనర్హత వేటు పడనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ అభ్యర్థుల్లో అత్యధికంగా కమలాపూర్, ఎల్కతుర్తి మండలాలవారే ఉండటం గమనార్హం.

గడువులోపే ఎలక్షన్ సైరన్..

సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు 2తో ముగియనుంది. ఆలోగా ఎన్నికలు నిర్వహించడానికి ఈసీ రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన కూడా అందుకు బలం చేకూర్చుతోంది. ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకోవడం వంటి పనులను జిల్లా యంత్రాంగాలు మొదలుపెట్టాయి.

'కొత్త' ప్రయత్నాలు ముమ్మరం..

ప్రజాప్రతినిధులు అనర్హత వేటు బారిన పడనున్న స్థానాలపై కొత్తవారు కన్నేశారు.. గడువుకు మూడునెలల ముందే అంటే మే నాటికే గ్రామపంచాయతీలకు ఎన్నికలు రావచ్చనే ఊహాగానాలు చక్కర్లుకొడుతున్నాయి. ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మల్చుకొని, సానుకూల వర్గాల మద్దతుతో గెలుపు సాధించాలని ఉవ్విళ్లూరు తున్నారు పలువురు ఆశావహులు. మరికొందరు ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ పదవులకు గాలం వేసే పనిలో పడ్డారు.

పెరగనున్న పంచాయతీల సంఖ్య..

2013లో ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పటికి మొత్తం 962 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. తండాలు, గూడేలను పంచాయతీలుగా చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా ఆ సంఖ్య మరింత పెరగనుందని సమాచారం. ఇప్పటికైతే వరంగల్ అర్బన్ జిల్లాలో 304, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 165, మహబూబాద్ జిల్లాలో 214, జనగామ జిల్లాలో 86 తండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. జిల్లాల విభజన తర్వాత తొలిసారిగా పంచాయతీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి ఎన్నికల తీరు కాస్త భిన్నంగా, ఉత్కంఠభరితంగానూ ఉండొచ్చు.

ఆ తర్వాత ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికలే..

పంచాయతీ ఎన్నికల తర్వాత ఎంపీపీ, జడ్పీటీసీ, పురపాలక సంఘాల ఎన్నికలు ఉంటాయి. ఉమ్మడి జిల్లాలో 50 ఎంపీపీ, 50 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. 760 ఎంపీటీసీ అభ్యర్థులను కూడా ఎన్నుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఎంపీలు, జడ్పీటీసీలు జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. వీరి పదవీ కాలం మరో ఏడాదితో ముగియనుంది.

అందని వేసవి సెలవుల పీపీఎల్స్

- పీఎస్, యూపీఎస్‌ల ప్రధానోపాధ్యాయుల నిరీక్షణ
- రెండేళ్లుగా ఎదురుచూపులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ప్రభుత్వ పీఎస్‌లు, యూపీఎస్‌లు ప్రధానోపాధ్యాయులు 2016 వేసవి సెలవుల్లోనూ విధులు నిర్వర్తించారు. ప్రభుత్వం ఆహార భద్రత పథకం కింద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే బాధ్యతలు అప్పగించింది. దీనిలో భాగంగా వంట చేసే ఏజెన్సీల ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో హెడ్మాస్టర్లు వేసవి సెలవుల్లో పని చేశారు. ఒక్క రోజు కూడ వాడుకోకుండా రోజూ పాఠశాలలకు వెళ్లినా ఇప్పటి దాకా వేసవి సెలవుల పీపీఎల్స్ మంజూరు కాలేదు.. వాటికి సమానమైన నగదైనా అందని వైనంపై వివరాలివీ..

2016 వేసవి సెలవుల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పిల్లలకు ఆట, పాటలు, పద్యాలు పాడించి మధ్యాహ్న భోజనం పెట్టించారు హెచ్ఎంలు. ఈ కార్యక్రమం 2016 ఏప్రిల్ 16 నుంచి జూన్ 11 వరకు 53 రోజులపాటు కొనసాగింది. అన్ని రోజులు దాదాపు అన్ని పీఎస్‌లు, యూపీఎస్‌లలో హెచ్ఎంలు, హైస్కూళ్లలో సెకండ్ హెచ్ఎంలు, టీచర్లు, ఇన్‌చార్జ్ హెచ్ఎంలు బాధ్యతలు నిర్వర్తించారు. అయితే సెలవుల్లో పని చేసిన ఉపాధ్యాయులకు వాస్తవానికి 24 రోజులు పీపీఎల్స్ మంజూరు చేస్తారని అంతా ఆశించారు. 2016 జూన్‌లో ఏడాది స్కూళ్ల ప్రారంభం కాగానే ఇవి రావాల్సి ఉండగా ఏడాది గడిచినా ఇంత వరకు అతీ గతీ లేదు.

డిక్లరేషన్ తీసుకున్నా.. ఫలితం సున్నా

అయితే విధులు నిర్వర్తించిన తర్వాత ప్రభుత్వం హెచ్ఎంల నుంచి ఒక డిక్లరేషన్ తీసుకుంది. దానిలో పీపీఎల్స్ అయితే పీపీఎల్స్ లేదా వాటి బదులు నగదు ఎంత అవుతుందో మొత్తం రాయించి తీసుకున్నారు. ఇక ఏదో ఒకటి మంజూరవుతుందని అంతా ఆశపడ్డారు. సుమారు రెండేళ్లు గడిచినా ఏదీ మంజూరు కాకపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

53 రోజులు పనిచేసినా.. మొండిచెయ్యే మిగిల్చారు

ఏటా హైస్కూళ్లలో టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించడానికి హెచ్ఎంలు, పరీక్షల ఇన్‌చార్జ్ టీచర్లకు పీపీఎల్స్ ప్రభుత్వం మంజూరు చేస్తోంది. పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన తర్వాత తేదీ నుంచి జూన్ 12 వరకు లెక్కించి వారికి మంజూరు చేస్తారు. 2016లో వారికి 17 రోజుల పీపీఎల్స్ ఎప్పుడో వారికి మంజూరయ్యాయి. 25 రోజులు పని చేసిన వారికి 17 పీపీఎల్స్ మంజూరైతే 53 రోజులు పని చేసిన వారికి ఇంత వరకు ఎందుకు మంజూరు చేయలేదని హెడ్మాస్టర్లు ప్రశ్నిస్తున్నారు.

21న టీపీఎఫ్ భారీ బహిరంగ సభ

వరంగల్ డిక్లరేషన్ జరిగి 20 ఏళ్లయిన సందర్భంగా కార్యక్రమం


పంజాగుట్ట/హైదరాబాద్: తెలంగాణ ఉద్యమానికి బీజం వేసిన వరంగల్ డిక్లరేషన్ జరిగి 20 ఏళ్లు గడిచాయి. ఈ సందర్భంగా ఈ నెల 21న తెలంగాణ ప్రజాఫ్రంట్(టీపీఎఫ్) ఆధ్వర్యంలో హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ జరగనుంది. ములుగు రోడ్డు నుంచి ర్యాలీగా బయలుదేరి సభా వేదిక వద్దకు సంఘం నాయకులు చేరుకోనున్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, విరసం నేత వరవరరావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, టీపీఎఫ్ అధ్యక్షుడు నలమాస కృష్ణ, సాంబశివరావు, చైతన్య మహిళా సంఘం అధ్యక్షురాలు దేవేంద్ర పాల్గొన్నారు. ఈసందర్భంగా 'ప్రజాస్వామిక తెలంగాణా సాధనకు పోరాడుదాం.. వరంగల్ డిక్లరేషన్‌కు 20 ఏళ్లు' అనే శీర్షికన ప్రచురించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పోరాటాలతో ఏర్పడిన తెలంగాణలో ప్రజాస్వామిక పోరు లేకుండా చేయాలని సర్కారు యత్నిస్తోందని హరగోపాల్ ఆరోపించారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వాలు పనిచేయాలే కానీ నిర్బంధాలతో కాదన్నారు. ప్రతిఘటన ఎలా ఉండాలో ప్రజలకు బాగా తెలుసన్నారు. సాయుధ పోరాటం, నక్సల్‌బరీ ఉద్యమాలు ఇక్కడి నుంచే వచ్చాయన్నారు. 1997 డిసెంబర్ 28,29 తేదీల్లో వరంగల్‌లో అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక ఆధ్వర్యంలో లక్షలాది మంది సమక్షంలో వరంగల్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామన్నారు. ప్రధానంగా 60 డిమాండ్‌లు ముందుకు వచ్చాయని, వాటి పరిష్కారంతోనే సంపూర్ణ తెలంగాణ సాధించినట్లు అవుతుందన్నారు. ఈ నెల 21న జరిగే సభను భగ్నం చేసేందుకు ప్రభుత్వం పలువిధాలుగా యత్నిస్తోందన్నారు. గతంలోనే చంద్రబాబు హయాంలో రెండున్నర లక్షల మందితో వరంగల్ డిక్లరేషన్ సభను నిర్వహించామన్నారు వరవరరావు. ఆ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ కూడా పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణలోని 7 మండలాలను ప్రభుత్వం ఏపీకి అప్పగించిందన్నారు. భౌగోళిక తెలంగాణ ఇంకా ఏర్పడలేదన్నారు. పాలమూరులో కరువు, వలసలు ఆగలేదని , ఆదిలాబాద్‌లో గోండులు, మహబూబ్‌నగర్‌లో చెంచుల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభను నిర్వహించి తీరుతామన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రజా సంఘాల ప్రతినిధులు శాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై జరిగిన దాడిని ఖండించారు. మందకృష్ణ మాదిగ ఉపవాసదీక్షను భగ్నంచేసి పోలీసులే ఎత్తుకెళ్లారన్నారు. బహిరంగ సభ సందర్భంగా ప్రజా కళామండలి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సమావేశంలో టీపీఎఫ్ ఉపాధ్యక్షుడు రవిచంద్ర, పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కావలి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వరవరరావు, హరగోపాల్, తదితరులు

మేడారానికి దిశానిర్దేశం

- భక్తుల సౌకర్యార్థం మేడారానికి రూట్‌మ్యాప్ రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వం
- జాతరలో రెండోసారీ వన్‌వే పద్ధతే
- కొత్తగా కాటారం - కాల్వపల్లి వన్‌వే ఏర్పాటు
- సిరోంచ నుంచి కాళేశ్వరం, కాటారం మీదుగా కొత్తరూట్



ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

అశేష భక్తజనం తరలొచ్చే మేడారం మహాజాతరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రూట్ మ్యాప్‌ను రూపొందించింది. ఇరుగు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి పోటెత్తే భక్తుల రాకపోకలకు దిశానిర్దేశం చేసేలా మ్యాప్ సిద్ధమైంది. గతంలో రూపొందించిన రూట్‌మ్యాప్‌కు కొత్తగా కాటారం - కాల్వపల్లి వన్‌వే దారి అదనంగా చేరడం గమనార్హం. అవిభక్త కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్రలకు మేడారం నుంచి తిరుగుముఖం పట్టే భక్తులకు ఈ రూట్ ఎంతో ఉపయోగపడనుంది. వరుసగా రెండోసారి జాతరకు వన్‌వే అమలు చేయనుండటంతో ట్రాఫిక్ కష్టాలూ తీరనున్నాయి. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జాతర జరుగనున్న సంగతి తెలిసిందే.

హైదరాబాద్, వరంగల్ - మేడారం

రాక హైదరాబాద్, వరంగల్ వైపు నుంచి వచ్చే భక్తులు వాహనాల్లో ములుగు, జంగాలపల్లి, పస్రా మీదుగా నార్లాపూర్ నుంచి మేడారానికి చేరుకోవచ్చు. అయితే ప్రైవేటు వాహనాలను నార్లాపూర్ సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు తరలిస్తారు. ఆర్టీసీ బస్సులైతే మేడారం ఆర్టీసీ బస్టాండ్ దాకా వెళ్తాయి.

పోక వన్‌వే కావడంతో భక్తులు మేడారం నుంచి బయలుదేరి నార్లాపూర్, బయ్యక్కపేట, గొల్లబుద్ధారం, రాంపూర్, కమలాపూర్ క్రాస్‌రోడ్డు నుంచి భూపాలపల్లి, పరకాల, గూడెప్పాడ్ మీదుగా హన్మకొండ, హైదరాబాద్‌కు చేరుకోవచ్చు.

కరీంనగర్, ఆదిలాబాద్ - మేడారం

రాక అవిభక్త కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని మంచిర్యాల, బెల్లంపల్లి, గోదావరిఖని, పెద్దపల్లి, రామగుండం నుంచి ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులు కాటారం, భూపాలపల్లి, గాంధీనగర్ క్రాస్‌రోడ్డు, గణపురం, వెంకటాపురం, జంగాలపల్లి, పస్రా మీదుగా మేడారం చేరుకోవచ్చు.

పోక తిరుగు ప్రయాణంలో కాల్వపల్లి, సింగారం, స్తంభంపల్లి, బోర్లగూడెం, రేగులగూడెం, యామన్‌పల్లి, చింతకానిక్రాస్, కాటారం నుంచి మంథని మీదుగా ఆయా జిల్లాలకు చేరుకోవచ్చు.

హోల్డింగ్ పాయింట్లు ఇవీ..

జాతర సందర్భంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఉన్న వాటినే పునరుద్ధరించనున్నారు. ముఖ్యంగా వరంగల్ రూట్‌లోని మల్లంపల్లి, జాకారం, ములుగు, జంగాలపల్లి, మచ్చాపురం వద్ద హోల్డింగ్ పాయింట్లు ఉంటాయి. వీటితోపాటు మేడారం నుంచి కరీంనగర్, ఆదిలాబాద్, మహారాష్ట్ర, సిరోంచ ప్రాంతాలకు తిరిగి పయనమయ్యే భక్తుల సౌకర్యార్థం కాల్వపల్లి, రేగులగూడెం, కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం వద్ద హోల్డింగ్‌పాయింట్లు ఉంటాయి. మేడారం నుంచి భద్రాచలం, ఛత్తీస్‌గఢ్ వైపునకు వెళ్లే మార్గంలోని చినబోయినపల్లి, ఏటూరునాగారం, కమలాపూర్ వద్ద హోల్డింగ్‌పాయింట్లు ఏర్పాటు చేశారు.

సిరోంచ, కాళేశ్వరం - మేడారం

రాక మహారాష్ట్రలోని సిరోంచ నుంచి మేడారానికి వచ్చే భక్తులకు ఈసారి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది. గోదావరిపై కాళేశ్వరం వద్ద వంతెన నిర్మాణం జరగడంతో మేడారం చేరుకునేందుకు మార్గం సుగమమైంది. సిరోంచ నుంచి వంతెన మీదుగా కాళేశ్వరం, మహదేవపూర్, కాటారం, భూపాలపల్లి, గాంధీనగర్ క్రాస్, గణపురం, వెంకటాపురం, జంగాలపల్లిక్రాస్, పస్రా, నార్లాపూర్ మీదుగా మేడారానికి చేరుకోవచ్చు.

పోక మేడారం నుంచి కాల్వపల్లి మీదుగా సింగారం, బోర్లగూడెం, రేగులగూడెం, యామన్‌పల్లి, చింతకానిక్రాస్, కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం వంతెన మీదుగా సిరోంచ, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు వెళ్లొచ్చు.

ఛత్తీస్‌గఢ్, భద్రాచలం - మేడారం

రాక ఛత్తీస్‌గఢ్, పాత ఖమ్మం జిల్లా పరిధిలోని భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం, పాల్వంచ, చర్ల నుంచి వచ్చే భక్తులు వాజేడు సమీపంలోని ముల్లకట్ట బ్రిడ్జి మీదుగా ఏటూరునాగారం చేరుకుంటారు. ఇక్కడి నుంచి చిన్నబోయినపల్లి, షాపెల్లి రోడ్డు, మల్యాల, కొండాయి మీదుగా ఊరట్టం నుంచి మేడారం చేరుకోవచ్చు.

పోక మేడారం నుంచి తాడ్వాయి, ఏటూరునాగారం మీదుగా ఆయా ప్రాంతాలకు చేరుకోవచ్చు.

నర్సంపేట, మహబూబాబాద్ - మేడారం

రాక మహబూబాబాద్ నుంచి వచ్చే భక్తులు గూడూరు, నర్సంపేట, మల్లంపల్లి, ములుగు, జంగాలపల్లి, పస్రా మీదుగా నార్లాపూర్ నుంచి మేడారం చేరుకోవచ్చు.

పోక మేడారం నుంచి బయలుదేరి నార్లాపూర్, బయ్యక్కపేట, కమలాపూర్ క్రాస్, భూపాలపల్లి, పరకాల, గూడెప్పాడ్, మల్లంపల్లి మీదుగా నర్సంపేట, మహబూబాబాద్‌లకు చేరుకోవచ్చు.

33 పార్కింగ్ స్థలాలు..

- మేడారం మహాజాతరలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 33 చోట్ల పార్కింగ్ స్థలాలను గుర్తించారు. గతంలో 27 ఉండగా, ఈ సారి అదనంగా ఆరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.
- మేడారం వైజంక్షన్ ఆర్టీసీ పార్కింగ్, వీఐపీ పార్కింగ్, వీవీఐపీ పార్కింగ్(మేడారం), బాషగూడెం పార్కింగ్, ఊరట్టం ఏరియాలో ఐదు పార్కింగ్ స్థలాలు ఉన్నాయి.
- కన్నెపల్లిలో 2, జంపంగవాగి, కొత్తూరు సబ్‌స్టేషన్, మారాచూరా రిజర్వు ఫారెస్టు, పోచమ్మ బంధన్, కొత్తూరు-1, 2, కాల్వపల్లి చెక్‌పోస్టు, కాల్వపల్లి క్రాస్ రోడ్డు వద్ద రెండు, బయ్యక్కపేట, చింతల్ ఆర్టీసీ పార్కింగ్, చింతల్‌క్రాస్‌రోడ్డులో రెండు, ఆరుమల్లగుట్ట, ఎర్రచెరువులో రెండు పార్కింగ్ స్థలాలు, వెంగళాపూర్, తురుకోనిచింతలు, బల్లారిచింతలు, యాసంగితోగు, వడ్లగూడెం, తాడ్వాయి ఆర్టీసీ పార్కింగ్, కాల్వపల్లి వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
   1) విశ్లేషణ 2) సంశ్లేషణ
   3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘనపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
   1) జ్ఞానం 2) వినియోగం
   3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
   1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
   1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
   3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
   1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
   2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
   3) సాపేక్ష సిద్ధాంతం
   4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
   1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
   2) తక్షణ పునశ్చరణ సూత్రం
   3) స్వీయగమన సూత్రం
   4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
   1) లక్ష్యాత్మక పరిశీలన
   2) తరగతి కాలం
   3) పాఠ్యాంశ నిడివి
   4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
   1) సింహావలోకనం 2) ప్రదర్శన
   3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
   1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
   2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
   3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



   4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం
19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
   1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
   3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
   1) పోస్టర్ 2) డయేరియా
   3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
   1) చార్ట్ 2) చిత్రం
   3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
   1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
   3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
   1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
   3) సోడియం బైకార్బొనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
   1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
   3) అయస్కాంత ధృవాల నియమం
   4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
   1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
   3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
   1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
   3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
   1) యుణికా 2) శాస్త్ర కేరళం
   3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
   1) రూపన 2) సంకలన
   3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
   1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
   2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
   4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
   1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
   3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
   1) బయోగ్యాస్---------శక్తి వనరు
   2) -------------తరగని శక్తి వనరు
   3) -----------గ్యాస్------శక్తి------
   4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
   1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
   2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
   3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
   4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
   1) గ్రీసు 2) ఈజిప్టు
   3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
   1) నైతిక 2) బౌద్ధిక
   3) సాంస్కృతిక
   4) వృత్తిపరమైన




శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
   1) సాకెట్ 2) జాక్సన్
   3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
   1) సాధారణీకరించును
   2) సరైన ప్రయోగ విధానం సూచించును
   3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
   1) అధ్యయన 2) అన్వేషణ
   3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
   1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
   1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
   3) బహుమానం
   4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
   1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
   3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these



24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▸...............
2. mptele ▸...............
3. lyeolw ▸...............
4. inbraow ▸...............
5. lihodya ▸...............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



పల్లెల అభివృద్ధి కోసమే ప్రగతి యాత్ర

నెక్కొండ, జనవరి 4: పల్లెల సమస్యల్ని తెలుసుకొని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకొర్పోలు, నాగారం, చిన్నకొర్పోలు గ్రామాలతోపాటు శివారు తండాల్లో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సమస్యల్ని తెలుసుకున్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు, ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిపై మాట్లాడారు. మహిళా సంఘాల స్ఫూర్తితో యువత సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని పెద్ది సూచించారు. ప్రతి సంఘాన్ని యూనిట్‌గా తీసుకొని, నిరుద్యోగ నిర్మూలనకు అభివృద్ధి నిధులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.మహిళా సంఘాలకు గ్రామాల్లో కుటీర పరిశ్రమల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయించడంతోపాటు, వివిధ రకాల వస్తువుల తయారీలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. రూ.40లక్షల నిధులను ప్రతి గ్రామానికి అందిస్తామన్నారు.


పెద్దకొరుపోలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది

రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి

వేసవిలో వట్టేవాగుపై బ్రిడ్జి నిర్మాణం

మండలంలోని పెద్దకొర్పోలు, నాగారం, చిన్నకొర్పోలు గ్రామాల ప్రజల చిరకాల కోరికైన వట్టెవాగుపై బ్రిడ్జీ నిర్మాణం వేసవిలో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. వట్టెవాగు నిర్మాణం ఫైల్ సీఎం ముందుందని తెలిపారు. పల్లెప్రగతి ముగింపు వరకు నిర్మాణ జీవోను తీసుకవస్తామని ఆయన హామీ నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గటిక అజయ్ కుమార్, సర్పంచ్‌లు పర్కాల భిక్షం, మెండె పద్మకుమారస్వామి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్‌నబీ, నుస్రత్‌తన్వీర్, వైస్ ఎంపీపీ సారంగపాణి, సోమయ్య, శాంతగోపాల్, లక్ష్మయ్య, రాము, శివకుమార్, బి.అజయ్, యాకయ్య, వెంకన్న, శ్యాంరెడ్డి, సురేష్, పుండరీకం, రాజిరెడ్డి, సత్యం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు


మౌనికను అభినందిస్తున్న ఏసీపీ సునితమోహన్

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మౌనిక ఎంపిక

నర్సంపేట టౌన్, జనవరి 04 : పట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్ జూనియర్ కళాశాలకు చెందిన బి.మౌనిక జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి తెలిపారు. ఈ నెల 7 నుంచి 9వరకు గుజరాత్ రాష్ట్రంలో జరిగే స్థాయి పోటీల్లో మౌనిక పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ సునితమోహన్, డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవరెడ్డి విద్యార్థిని అభినందించారు.


విద్యార్థినిని అభినందిస్తున్న ఆర్డీవో

నేషనల్ స్కాలర్‌షిప్ సాధించిన 'విజ్‌డమ్' విద్యార్థిని

నర్సంపేట, జనవరి 4: ఇటీవల నిర్వహించిన నేషనల్ స్కాలర్‌షిప్ (ఎన్ఎస్ఇ)ఆన్‌లైన్ పరీక్షలో 9వతరగతి(ఐఐటీ)కి చెందిన విజడమ్ విద్యార్థిని రౌతు సిరికి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం లభించినట్లు పాఠశాల డైరెక్టర్ జావెద్ గురువారం తెలిపారు. మొదటి ర్యాంక్‌ను సాధించిన సిరికి ఐఎస్‌వో సర్టిఫికెట్‌తో పాటు రూ.16,500 నగదుతో పాటు స్కాలర్‌షిప్ లభించిందన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ఆర్డీవో రవి, పాఠశాల కరస్పాండెంట్ జావెద్, ఎంఈవో పూర్ణచందర్, సీఐ కొత్త దేవేందర్‌రెడ్డి, ఎస్సైలు రాజువర్మ, నాగ్‌నాథ్, డైరెక్టర్ జహంగీర్, ప్రిన్సిపాల్ సంపత్, ప్రకాశ్, రహిమొద్దీన్, ఐఐటీ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, కర్ణాకర్, రాజ్‌కిరణ్, ఖాసీం, రాజు, సంపత్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు.

విద్యుత్ సరఫరా బంద్

నెక్కొండ, జనవరి 4: మండలంలోని పనికర, నెక్కొండ తండాలు ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపికై వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామస్థులు ముందుకు రాకపోవడంతో విద్యుత్ సరఫరాను గురువారం సాయంత్రం నుంచి నిలిపివేశారు. ఈ విషయమై విద్యుత్ ఏడీఈ నాగరాజును వివరణ కోరగా వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణంలో లబ్ధిదారులు నిర్లక్ష్యం చేసినందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ గ్రామాల్లో విద్యుత్‌సరఫరానిలిపివేశామన్నారు.

పలువురికి సావిత్రిభాయి పూలే అవార్డు అందజేత


అవార్డును అందుకుంటున్న అశోక్‌కుమార్

వర్ధన్నపేట, జనవరి 4: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో హెచ్‌ఐవీ ఎయిడ్స్, ఐసీడీసీ కౌన్సిలర్‌గా పనిచేస్తున్న ఎన్. అశోక్‌కుమార్ సావిత్రిభాయి పూలే అవార్డు పొందారు. బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో అవార్డు అందజేసినట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పర్వతగిరిలో దేవరాజుకు..

పర్వతగిరి, జనవరి 4: మండలంలోని ఏనగల్లు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు తమ్మిశెట్టి దేవరాజుకు సావిత్రిబాయి పూలే అవార్డును అందించారు. హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో అవార్డును ప్రదానం చేశారు. గురువారం దేవరాజు మాట్లాడుతూ విద్యారంగంలో చేసిన సేవలకు అవార్డు ఇచ్చారన్నారు.

గీసుగొండలో అశోక్‌కు..

గీసుగొండ, జనవరి 4: గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన గోదాసి అశోక్‌కుమార్‌కు సావిత్రీభాయిపూలే అవార్డు అందించి ఘనంగా సన్మానించి నట్లు ఆయన గురువారం తెలిపారు. హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పూలే సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు యేపూరి వెంకటేశ్వర్‌రావు ప్రశంసాపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, సంతోష్, సందీప్, కరుణాకర్, సుధాకర్ పాల్గొన్నారు.

దామెరలో సుమలతకి..

దామెర, జనవరి 4 : మండలంలోని వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న వెల్దండి సుమలత పూలే రాష్ట్ర స్థాయి అవార్డు 2018కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ సావిత్రిబాయి అవార్డును అందుకోవడం సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న దేవరాజు


అవార్డు అందుకుంటున్న గోదాసి అశోక్

అనాథాశ్రమాన్ని సందర్శించిన ట్రెయినీ కలెక్టర్


ఆశ్రమంలో పిల్లలతో మాట్లాడుతున్న సంతోష్

నర్సంపేట, జనవరి 4: పట్టణంలోని అంగడి రోడ్‌లోని సంజీవని అనాథాశ్రమాన్ని గురువారం సాయంత్రం ట్రెయినీ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలకు చెందిన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. జేజే యాక్టు ప్రకారం అనాథశ్రమంలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ఆయన కితాబునిచ్చారు. ఆశ్రమ పాఠశాల తరగతి గదులను, పడక గదులను, టార్మెట్రిని పరిశీలించారు. అనంతరం పిల్లలను సమస్యలు ఏమైన ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నిర్వహకులు ఏ.మోహన్‌రావు, సీడీపీవో పద్మ, జిల్లా అధికారి మహేందర్, ఆశ్రమ ఇన్‌చార్జి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే 'పెద్ది' పల్లె ప్రగతి

టీజేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్

నర్సంపేట టౌన్, జనవరి 4 : ప్రజలను మభ్యపెట్టేందుకే నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పల్లె ప్రగతి పేరుతో గ్రామాల్లో పర్యటిస్తున్నారని, గ్రామాల్లోని అంగన్‌వాడీలను బెదిరింపులకు గురిచేస్తూ యాత్ర విజయవంతం కోసం వినియోగించుకుంటున్నారని టీజేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ ఆరోపించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వందలాది ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ పల్లెప్రగతి పేరుతో పెద్ది తన రాజకీయ యాత్రను కొనసాగిస్తున్నారన్నారు. పాలకవర్గం నాయకుడై వుండి ప్రతిపక్షనాయకుడిలా వ్యవహరిస్తూ యాత్రలు చేయడం ఎవరిని మోసం చేయడానికని ప్రశ్నించారు. జూరాల టు పాకాల ప్రాజెక్టును నిర్మిస్తానని హామీ ఇచ్చిన వారు నేడు గోదావరి జలాలను పాకాలకు మళ్లిస్తామనడం చేతలకు, మాటలకు పొంతనలేని మాటాలన్నారు. నియోజకవర్గంలో అత్యధిక ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి వున్నారని, అటువంటి రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు వ్యవసాయ మార్కెట్‌లో పాలకవర్గాన్ని మూడేళ్లుగా నియమించకపోవడంతో రైతులపై టీఆర్‌ఎస్ నేతకు వున్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రెండు, మూడు జిల్లాల్లోనే అభివృద్ధి చేస్తూ మిగతా జిల్లాలపై వివక్ష ప్రదర్శిస్తున్నదన్నారు. షేక్‌జావెద్, బొనగానిరవీందర్, బొట్లపవన్, రజనీకాంత్, గండికమల్, పొలబోయిన లక్ష్మయ్య పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంబటి శ్రీనివాస్

'గడీని పాఠశాలకు అప్పగించాలి'


పాఠశాల ఆవరణను శుభ్రం చేస్తున్న గ్రామస్థులు

పర్వతగిరి, జనవరి 4: మండలంలోని కల్లెడ గ్రామంలోని దొరల గడీని పాఠశాల నిర్వహణకు అప్పగించాలని కోరుతూ సుమారు 400 మంది గ్రామస్థులు గురువారం గడీ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడీలో గతంలో ఆర్డీఎఫ్ పాఠశాల నిర్వహించేవారని, కొన్ని కారణాల వల్ల పాఠశాలను వేరేచోటికి తరలించారన్నారు. పాఠ్యాంశాల్లో చోటు దక్కించుకున్న గడీకి విశిష్ట ప్రాశస్త్యం ఉందని, పాఠశాలను గడీలోనే కొనసాగించాలని కోరారు. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలకు చెందిన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కోసం వినియోగిస్తామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠశాలను కొనసాగిస్తామని తెలిపారు.

య, వ్యయాలు..

3 నుంచి 2016 వరకు

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

హాజాతరను 1968 నుంచి దేవాదాయ శాఖ ంది. అప్పటికే వేలాది మంది భక్తులు జాత తల్లులకు తమ కానుకలు చెల్లించేవారు. య శాఖ పరిధిలోకి జాతర వెళ్లడంతో ఆ రూ.1,20,114లు రాగా, రూ.60,173 లు ఐదు దశాబ్దాల అనంతరం 2016 జాతర .20కోట్లకు చేరింది. వీటిలో రూ.4.72కోట్లు ఇతర పనులకోసం ఖర్చు చేశారు. కాగా, 016 వరకు జాతర ఆదాయ వ్యయాలు ఈ

ఆదాయం	ఖర్చు
రూ.1,20,114	రూ.60,173
రూ.1,32,200	రూ.74,252
రూ.1,39,962	రూ.1,59,012
రూ.1,98,312	రూ.1,90,000
రూ.2,27,853	రూ.2,20,000
రూ.1,77,197	రూ.1,60,000
రూ.4,50,000	రూ.3,20,000
రూ.4,81,680	రూ.4,01,000
రూ.9,03,468	రూ.5,77,000
రూ.14,76,000	రూ.11,07,942
రూ.19,50,000	రూ.16,57,000
రూ.24,90,000	రూ.16,57,000
రూ.31,70,000	రూ.29,60,000
రూ.39,32,000	రూ.28,30,000
రూ.49,04,020	రూ.29,30,000
రూ.58,59,438	రూ.44,26,945
రూ.84,07,910	రూ.65,07,602
రూ.1,05,94,873	రూ.1,03,24,317
రూ.1,23,09,990	రూ.98,24,038
రూ.1,15,50,704	రూ.1,47,02,804
రూ.2,54,92,086	రూ.1,14,75,710
రూ.3,73,94,141	రూ.2,27,99,989
రూ.5,91,41,875	రూ.2,84,24,916
రూ.8,74,61,602	రూ.6,14,21,821
రూ.7,20,00,000	రూ.4,72,00,000



దుకాణాల వద్ద కొనుగోళ్ల కోలాహలం







తలనీలాలు సమర్పించుకుంటున్న భక్తులు



జాతరలో వంటా వార్పు

మేడారం వన
సమ్మక్క-సార
నికి గురువార
లివచ్చారు. దీ
పరిసరాల్లో స
కొంది. జంప
స్నానమాచరి
సమర్పించార
దర్శించుకుని
పసుపు, కుం
గారం), చీర,
చారు. అనంత
పూనకాలు, డ
నడుమ అమ్మ
మిచ్చి, మొక్కు
న్నారు. కాగా
సరాల్లో పారి
బ్లీచింగ్ పౌడ
తొలగించారు.

'జాతర విజయవంతానికి సహకరించాలి'

ఏటూరునాగారం రూరల్, జనవరి 4 : మేడారం సమ్మక్క-సారలమ్మల జాతరను విజయవంతం చేసేందుకు ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు అన్నారు. గురువారం సాయంత్రం ఐటీడీఏ సమావేశంలో మందిరంలో ఆయా ఆదివాసీల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారం జాతరలో ఏర్పాటు చేసే వ్యాపార దుకాణాలపై ఆదివాసీ సంఘాలతో కలిసి పీవో చక్రధర్‌రావు, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జాతరలో గద్దెల ప్రాంగణంలోనే కాకుండా జాతరకు 12 కిలోమీటర్ల దూరంలో మద్యం, బెల్లం, కోళ్ళ దుకాణాలు ఆదివాసీలు ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులు సహకరించాలని, అంతేకాకుండా జాతరలో అధీక ధరలకు వస్తువులను అమ్మకుండా సరసమైన ధరలకు అమ్మినట్లయితే బాగుకుంటుందని వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అంతేకాకుండా ఆదివాసీ సంఘాలు ఒక్కరిపై నిందాలు వేసుకోకుండా ఐక్యంగా ఉండాలని కొందరు నాయకులు తెలిపారు. అనంతరం పీవో మాట్లాడుతూ సంఘాల మద్య విభేదాలు ఉంటే పరిష్కరించుకోవాలని, జాతరను విజయవంతం చేసేందుకు సహరించాలని ఆయన తెలిపారు. సంక్రాంతి తర్వాత జాతరలో మద్యం షాపులు తప్ప బెల్లం, కోళ్ళ షాపులకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

షాపుల కేటాయింపు పై ఆరుగురితో కమిటీ

మేడారం జాతరలో మద్యం, బెల్లం, కోళ్ళ షాపులు ప్రతిది 38 చొప్పున కేటాయించడం జరిగింది. ఇట్టి షాపులను ఆదివాసీలకు కేటాయించేందుకు ఆయా సంఘాల లోని నాయకులతో 6 గురి కమిటీని వేశారు. ఈ కమిటీ మేడారం ట్రస్టు బోర్డు చైరక్మన్‌కాకా లింగయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా కమిటీ అధ్యక్షుడిగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావును సభ్యులుగా తుడుందెబ్బ నుంచి పొదెం రత్నం, ఆదివాసీ సేవ సమితి మడి సాయిబాబా, కొర్నిబెల్లి రాజేశ్వర్ రావు ఆదివాసీ సంక్షేమ పరిషత్ తుడుందెబ్బ నుంచి పులిసె బాలకృష్ణ, ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం నుంచి కోడి సతీష్‌ను నియమించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మేడారం ఆదివాసీలకు మద్యం, బెల్లం, కోళ్ల షాపులను కేటాయించే భాధ్యతలను చూస్తారు. కమిటీ నిర్ణయాల ప్రకారమే ఆదివాసీలకు ఏఏ షాపులు ఎక్కడ ఏర్పాటు చేయాలో నిర్ణయిస్తారు. కమిటీ నిర్ణయాలను రెండు రోజుల్లో తెలుపాలని పీవో కమిటీకి సూచించారు.

ఈ సమావేశంలో ట్రస్టు బోర్డు చైర్మన్ కాకా లింగయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, డిటీడీవో ఎర్రయ్య, డిప్యూటీ ఈవో నరసింహ, ఆయా సంఘాల ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీవో చక్రధర్‌రావు

నామ్‌కే వా
వైద్య శి

మేడారం, జనవరి 4
స్తున్న తరుణంలో మేడారం
వాస్తే అన్నట్లుగా గురు
ఏర్పాటుచేశారు. హెల్త్ స
ఎం, ఆశా వర్కర్లు విధు
ఉండగా.. మల్లెపువ్వులు అ
న్నారు. అభివృద్ధి పనులతో
ధూళితో కలుషితమైన
భక్తులు, స్థానికులు అనా
సతమతం అవుతున్నారు.
బ్బందికి ఈవిషయం పట్ట
బిరం ఎక్కడ ఉందో కూడా
లకు తెలియని దుస్థితి. ఇ
కారులు స్పందించి ప్రజా
చారం భక్తులు, స్థానికులక
తీసుకోవాలని కోరుతున్నార



వైద్య శిబిరంలోని

జంపన్నవాగులో 12 అడ్డుకట్టలు



మేడారం, జనవరి 4 : తాడ్వాయి మండలంలోని మేడారం మహాజాతరకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జంపన్నవాగులో ఇసుక బస్తాలతో 12చోట్ల అడ్డకట్టలు నిర్మిస్తున్నారు. డోజర్లతో మొదట ఇసుకను చదునుచేసి బస్తాల్లో నింపి వాగుకు అడ్డంగా కట్టలను నిర్మిస్తున్నారు. జాతర సమయంలో లక్నవరం సరస్సు నుంచి విడుదల చేసే నీరు ఇక్కడ నిల్వచేసి భక్తుల పుణ్యస్నానాలకు వినియోగించేందుకు ఈ పనులు చేస్తున్నారు.

జంపన్నవాగులో బ్యాగులతో ఏర్పాటుచేసిన అడ్డుకట్ట

లో పర్యటించిన మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు

వరి 4 : తాడ్వాయి మండలం
మ్మక్క-సారలమ్మ మహాజాతర
రువారం గ్రేటర్ వరంగల్ ము
 అధికారులు మేడారం పరిస



మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిం

మాజీ ఎమ్మెల్యే సీతక్క డిమాండ్

ఏటూరునాగారం, జనవరి 4 : దేశంలోనే ప్రసిద్దిగాంచిన సమ్మక్క- సారలమ్మ మేడారం జాతరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ హోదా కల్పించాలని, మేడారం అభివృద్ధి కోసం కేటాయించిన రూ. 80 కోట్ల పనుల్లో అవినీతి కూరుకు పోయిందని, అవినీతిపై సీబీసీఐడీచే విచారణ చేపట్టాలని ములుగు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు ధనసరి అనసూయ(సీతక్క) డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు జాతర అభివృద్ధిపై ఏడాది ముందుగానే సమీక్షా సమావేశాలు నిర్వహించి మంత్రులు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు అధికారులతో మమేకమై అభివృద్ది పనులు చేపట్టాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం జాతరకు నెల రోజుల ముందు రూ. 80 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించి అభి



సమావేశంలో మాట్లాడుతు

అవినీతిని ఎండగట్టినందుకే కలెక్టర్

అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చేస్
మాలను ఎండగట్టినందుకే పనికట్టుకుని
కలెక్టర్‌లను ప్రభుత్వం బదిలీ చేసిం
అనుభవం లేని కలెక్టర్‌లను నియమిస్తే
యవంతం అవుతుందని ప్రశ్నించారు.

వరంగల్ మార్కెట్‌లో.. చిల్లర దందా..



రైతులు తెచ్చిన పత్తి బస్తాల నుంచి పత్తిని తీసుకుంటున్న దృశ్యం

- మార్కెట్లో పేట్రేగిపోతున్న పత్తి దొంగలు
- రైతుల సరుకు నుంచి చాటుగా తస్కరింపు
- వేలాది రూపాయలు నష్టపోతున్న రైతులు
- బినామీ అడ్తి దుకాణాలే గోదాములు
- రోజుకు లక్ష రూపాయల్లో క్రయవిక్రయాలు
- అడ్డుకట్ట వేస్తామంటున్న చైర్మన్, కార్యదర్శి

■ వరంగల్ టౌన్

వరంగల్ వ్యవసాయ మార్కెట్లో చిల్లర దందా యథేచ్ఛగా సాగుతోంది. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు మార్కెట్లో అమ్ముకుందామని వస్తే తెచ్చిన సరుకును తస్కరించే వారే ఎక్కువయ్యారు. దానం.. మునీం.. అడుక్కునుడు.. శాంపిల్ కూటుకు కిలోలాంటి రకరకాల పేర్లతో కొందరు కార్మికులు రైతుకు బొక్క పెడుతున్నారు. గుప్పెడు గుప్పెడు సరుకును తీసేస్తున్నారు. కనీసం రెండు నుంచి మూడు కిలోల పత్తిని తీసుకుంటున్నారు. అంటే ఒక్కో రైతు సరుకు ధరను బట్టి కనీసం వంద రూపాయల మేరకు నష్ట పోతున్నాడు. ఈ లెక్కన మార్కెట్లో ఒక రోజుకు లక్ష రూపాయలకు పైగా రైతులు నష్టపోతున్నట్లు లెక్క. పోగు చేసుకుంటున్న పతిని కార్మికులు అక్కడే చిల్లర కొనుగోలుదారులకు అమ్మేస్తున్నారు.

వాస్తవానికి మార్కెట్లో రైతు సరుకులను కొనుగోలు చేయాలంటే అడ్తి, ఖరీద్దారులు మార్కెట్ కమిటీ నుంచి లైసెన్సులు పొందాలి. అదే విధంగా చాంబర్ ఆఫ్ కామర్స్‌లో సభ్యులుగా ఉండాలి. కానీ ఇక్కడ ఎలాంటి లైసెన్సులు పొందకుండానే చిల్లర కొనుగోలుదారులు, దళారులు లక్షలాది రూపాయల వ్యాపారం కొనసాగిస్తూ మార్కెట్ ఆదాయానికి గండి పెడుతున్నారు. చిల్లర కొనుగోళ్లకు అడ్తిదారులకు కేటాయించిన దుకాణాలను కూడా గోదాములుగా వాడుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా.. అడ్తి, ఖరీద్దారులు, చాంబర్ నుంచి ఆయా సెక్షన్ల ప్రతినిధులు.. ఇలా ఎవరు కూడా చిల్లర దందాను అడ్డుకున్న దాఖలాలు లేవని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

అదే విధంగా మార్కెట్లో కొందరు ఉద్యోగులు, యార్డు ఇన్‌చార్జిలు కూడా చిల్లర దందాకు వంత పాడుతున్నారని, అందుకే చిల్లర దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోందని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్, కార్యదర్శి, పాలకవర్గం స్పందించి చిల్లర దందాను అరికట్టకపోతే రానున్న రోజుల్లో ఏనుమాముల మార్కెట్‌కు సరుకు అమ్ముకునేందుకు రైతులు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయని అంటున్నారు.

మేస్త్రీల చేతివాటం

మార్కెట్లో హమాలీ మేస్త్రీలు చేతివాటం చూపిస్తూ కార్మికుల పొట్టగొడుతున్నారు. ఒక్కో మేస్త్రీ కింద 20, 30మంది హమాలీ కార్మికులు పనిచేస్తారు. ఒక్కో మేస్త్రీకి 5 నుంచి 10 దుకాణాలుంటాయి. ఆ దుకాణాలకు సంబంధించిన సరుకు ఏ మొచ్చినా సదరు మేస్త్రీ కింద పని చేసే కార్మికులే చేయాలి. అయితే సరుకుకు సంబంధించిన డబ్బులు కొందరు మేస్త్రీలు తీసుకుని కార్మికులకు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిస్తున్నారు. దీంతో కార్మికులు రైతుల నుంచి సరుకును తీసుకుని, అమ్ముకుని అదే కూలీ కింద జమకట్టుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో చైర్మన్, కార్యదర్శి రైతుల సరుకును అక్రమంగా తీసుకోవద్దని నిబంధన విధించడంతో కార్మికులు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మేస్త్రీలు కూలీ డబ్బులు ఇవ్వరు.. రైతుల నుంచి సరుకు తీసుకోకూడదంటే.. తామెలా బతికేదని అంటున్నారు. రైతుల నుంచి సరుకును తీసుకోవద్దంటే పనులు నిలిపివేసి సమ్మెచేస్తామని హెచ్చరిస్తున్నారు.

చిల్లర దందాకు చెక్ పెడుతాం

మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మల

మార్కెట్లో చిల్లర దందాకు చెక్ పెడుతాం. రైతుల సరుకును తస్కరిస్తే ఊరుకునేది లేదు. సరుకు గుంజుకోవడం, అడుక్కోవడం చేయకూడదు. కార్మికులకు దిగుమతి, కటాయింపు, నెంబరింగ్, కాంటా కోసం ఒక బస్తాకు 8రూపాయలకు పైగా ఇస్తున్నాం. కార్మికులకు కూలీ డబ్బులు చెల్లించిన తరువాత కూడా రైతుల సరుకును తస్కరించడం నిబంధనలకు విరుద్ధం. అయినా చాటుమాటుగా దందా కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. వారికి సహకరించే వారిపై చర్యలు తీసుకుంటాం. సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం.

అడుక్కోవడం, గుంజుకోవడం ఉండదు

మార్కెట్ చైర్మన్ కొంపల్లి ధర్మరాజు

ఇక నుంచి మార్కెట్లో రైతులను అడుక్కోవడం, గుంజుకోవడం ఉండదు. ఇటీవల ప్రత్యక్షంగా దాడులు చేసి దొంగ పత్తి కొనుగోళ్లను పట్టుకుని మార్కెట్ ఫీజు కింద జమ చేశాం. కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరించాం. ఇక నుంచి అడుక్కోవడం, గుంజుకోవడం కుదరదని చెప్పాం. అయితే కార్మికులు మాత్రం మార్కెట్లో దిగుమతులను నిలిపివేస్తామని, సమ్మె చేస్తామని చెబుతున్నారు. అయినా వెనక్కి తగ్గేది లేదు. ప్రతామ్నాయ ఏర్పాటు చేసైనా క్రయ విక్రయాలు జరిగేలా చూస్తాం.

గురిజాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం : ఎంపీపీ

చెన్నారావుపేట జనవరి4: మండలంలోని గురిజాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎంపీపీ జక్క అశోక్ అన్నారు. గురువారం మండలంలోని గురిజాలలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో రూ. 2లక్షలతో నిర్మించిన వంట గదులను ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ.4లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాంరెడ్డి, వైస్ఎంపీపీ భరత్, పార్టీ గ్రామ అధ్యక్షుడు గుర్రం అచ్చయ్య, చైర్మన్ బండారి సాంబయ్య, వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మెట్టు రమేష్, గజ్జిరాజు, అల్లి రాజు, చందర్‌రావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



శ్మశానవాటిక పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ - ఆదిలాబాద్
రంగ 70 - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ - గద్వాల్
భువనేశ్వరి - ఐజ
శ్రీదేవి 70 - కొత్తకోట
వెంకటేశ్వర - తొర్రూర్

అశోక 70 - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్

శ్రీనివాస - కడ్తాల్
సందీప్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
రాఘవేంద్ర - మక్తల్
బాలాజి - సిద్దిపేట
వెంకటేశ్వర - తూప్రాన్
సాయిబాబా - షాద్‌నగర్
కృష్ణ కళామందిర్ - చర్ల
బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN - 4.20PM
ASIAN - 1.30PM
Cine Planet - 1.30PM
Cinetown - 9.15PM
ASIAN - 4.35,10.30
ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR 10.45,1.50,7.35,10.40
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR 10.35,4.25,7.45,10.50
PVR 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30

Cinemas అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
Cinemas శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis 10.15,1.15,7.10,10.10
Cinépolis 10.15,1.15,7.15,10.15
Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30

దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30

ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
ASIAN చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15

సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్

రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం

వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహరంగా - పసర

మహబూబ్‌నగర్

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ

వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి

సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

వైభవంగా శోభయాత్ర

ప్రసాదాన్ని పంపిణీ చేసిన రామానందజీయర్‌స్వామి

నర్సంపేట జనవరి 4 : రామానుజాచార్యుల అద్వైత సిద్ధాంతాలు వెయ్యేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన 120 ఏళ్ల జయంతిని పురస్కరించుకొని శంషాబాద్‌లోని ముచ్చింతల్ శ్రీరామనగర్‌లో 120 కిలోల బంగారంతో మార్చిలో వెయ్యికోట్లతో 216 అడుగుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న పర్యటనలో భాగంగా నర్సంపేటలో వికాస తరంగణి ఆధ్వర్యంలో రామానందజీయర్‌స్వామి శోభయాత్రను గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం నర్సంపేటలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహం వద్ద మంగళహారతులు మహిళల కోలాటల మధ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై రామానంద జీయర్‌స్వామి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర ఆర్ అండ్‌బీ అతిథి గృహం నుంచిబస్టాండ్ సెంటర్, అంగడి సెంటర్‌మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మహిళలు హారతులిచ్చి స్వామికృపకు పాత్రులయ్యారు. హారతులతో వచ్చిన మహిళలకు,భక్తులకు రామానందజీయర్ స్వామి ప్రసాదాన్ని అందజేశారు. శోభయాత్ర అనంతరం వాసవి కల్యాణ మండపంలో శ్రీరామపాదుక పట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వికాస తరంగిని బాధ్యులు డాక్టర్ చామర్తి ఉషారాణి, కృష్ణారావుతో పాటు భక్తులు, పాల్గొన్నారు.



నర్సంపేటలో రామానందజీయర్‌స్వామి శోభయాత్ర



శోభయాత్రలో ప్రసాదం వితరణ చేస్తున్న రామానందజీయర్‌స్వామి

టెక్స్‌టైల్‌పార్కు స్థలాన్ని పరిశీలించిన కొరియా బృందం



మ్యాప్ ద్వారా టెక్స్‌టైల్‌పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న కొరియా బృందం

గీసుగొండ, జనవరి4: మండలంలోని శాయంపేట శివారులో దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో నిర్మించబోయే కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని దక్షణ కొరియా టెక్నికల్ బృందం గురువారం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా టెక్స్‌టైల్‌పార్కు స్థలానికి వచ్చే వివిద మార్గాలను, భూమి స్థితిని, నీటి సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యుత్ సరాఫరా, ఎన్నిరోజుల్లో పరిశ్రమలు స్థాపించడానికి స్థలాన్ని అనుకూలంగా మారుస్తారు అని టీఎస్ఐఐసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణం, విస్తరణ పార్కు వచ్చే మార్గాలు, పార్కుచుట్టు ఏర్పాటు చేసే రక్షణ వంటి అంశాలను వారు ఆరా తీశారు. పార్కు పరిధిలో ఎంత తొందరగా వసతులను కల్పిస్తే అంత తొందరగా పరిశ్రమలను నెలకొల్పటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇక్కడి వసతుల ఏర్పాటు గురించి తమ దేశంలోని టెక్స్‌టైల్ కంపెనీలకు సమగ్ర రిపోర్టును అందించనున్నట్లు చెప్పారు. టెక్స్‌టైల్ పార్కు మ్యాప్‌ను, పార్కుచుట్టు ఉన్న పరిస్థితులను పరిశీలించారు. కార్యక్రమంలో కొరియా బృందంతో టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ రాథోడ్, డీఈ రాజగోపాల్, ఐఎల్ఎఫ్ఎస్ ప్రతినిధులు శివ, జ్ఞానేష్, బెంజ్‌మన్ తదితరులు ఉన్నారు.